ఆంధ్రజ్యోతి



శ్రీ పొట్టి శ్రీరాములు

నెల్లూరు

16

బుధవారం 3 జనవరి 2018

నేటి నుంచి సైన్స్ ఫెయిర్



నెల్లూరు : సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొనే వారి కోసం ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లు

- రాష్ట్రస్థాయి ప్రదర్శనకు జిల్లావేదిక
- మూడు రోజులపాటు నిర్వహణ
- 13 జిల్లాల నుంచి 234 నమూనాలు
- ప్రారంభోత్సవానికి హాజరుకానున్న మంత్రులు
- ఏర్పాట్లు పరిశీలించిన డీఈవో శామ్యూల్

- వివరాలు 3వ పేజీలో..

- తొలిరోజు 'జన్మభూమి' ఇలా...
- అక్కడక్కడా బహిష్కరణల పర్వం
- కావలిలో టీడీపీ నేతల వాగ్వాదం
- కలువాయిలో జనం కరువు
- మీజూరులో అధికారుల అడ్డగింత
- సర్వేపల్లిలో మంత్రి సోమిరెడ్డి
- నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- రేషన్‌కార్డులు, పింఛన్ల పంపిణీ

అడ్డగింపులు.. నిరసనలు

నిరసనలు... అడ్డగింతలు.. వాగ్వాదాలు.. బహిష్కరణల నడుమ జిల్లాలో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మొదలైంది. వెంకటాచలం మండలం సర్వేపల్లి, పొదలకూరు మండలం దుగ్గుంట గ్రామాల్లో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య ప్రజాప్రతినిధులంతా హాజర య్యారు. కొన్నిచోట్ల జన్మభూమి గ్రామసభలను ప్రజలు బహిష్కరించి నిర సనలు తెలియజేశారు. నాయకులు ఉన్న గ్రామ సభలు విజయ వంతమవగా, అధికా రులు నిర్వహించిన సభలు మొక్కుబడిగా జరిగాయి. 9



దొరవారిసత్రం : మీజూరు చెక్‌డ్యాం వద్ద ప్రజాప్రతినిధులను, అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు



వెంకటాచలం : సర్వేపల్లిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సోమిరెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజు తదితరులు

రూ.282 కోట్లతో పారిశ్రామికవాడ

- 537 ఎకరాల విస్తీర్ణంలో లెదర్‌పార్క్
- యువతకు శిక్షణతోపాటు ఉపాధి
- జేసీ ఇంతియాజ్

8

2 గంటలు.. నాలుగిళ్లు గుల్ల

- మనుబోలులో భారీ చోరీలు
- 73 సవర్ల బంగారం, 5 లక్షలు అపహరణ
- ప్రజల్లో భయం.. భయం

6

పక్షుల పండుగ ఏర్పాట్లు షురూ!

- శరవేగంగా పనులు
- ముస్తాబవుతున్న సూళ్లూరుపేట
- ఫెస్టివల్‌కు నటి హన్సిక రాక

- వివరాలు 8, 9లో



ముగ్గురమ్మల తిరునాళ్ల

అల్లూరు జాతర కళను సంతరించుకుంది. మంగళవారం గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మ తిరునాళ్ల వైభవంగా జరిగింది. ఉదయం నుంచి విశేష పూజలు అనంతరం సాయంత్రం అమ్మవార్లను విశేషంగా అలంకరించి, రథాలపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి జరిగిన సంగీత విభావరి భక్తులను ఆకట్టుకుంది. 7

నేటి నుంచి 'సంకల్పం'

- 'పది'లో ఉత్తమ ఫలితాలే లక్ష్యం
- ప్రతి రోజూ స్లిప్ టెస్టులు

14

లక్ష్యం 850.. చేసింది 5!

- వేసక్టమీ శస్త్రచికిత్సలపై నిర్లక్ష్యం
- అవగాహన కార్యక్రమాలూ లేవు!
- కు.నిలో వైద్య ఆరోగ్య శాఖ తీరిది!

14 లో..

family PLANNING

'ఎర్ర' దొంగలు దొరికారు!

- 14 మంది స్మగ్లర్ల అరెస్టు
- 352 కేజీల దుంగలు స్వాధీనం
- రవాణాపై నిరంతరం నిఘా
- పట్టుబడితే ఆస్తులూ సీజ్ చేస్తాం
- ఓఎస్డీ విఠలేశ్వర్ హెచ్చరిక

- వివరాలు 6వ పేజీలో..



స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న ఓఎస్డీ విఠలేశ్వర్

మాటకు తూటా



ఎన్నికల బరిలో దిగు తేల్చుకుందాం !

● బొమ్మిరెడ్డికి కురుగొండ్ల సవాల్

వెంకటగిరి, జనవరి 2: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని వారు అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని, దమ్ముంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల బరిలో దిగాలని జడ్పీ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిపై ఎమ్మెల్యే కురుగొండ్ల పరోక్షంగా సవాల్ విసిరారు. మంగళవారం ఆయన నివాసంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారదతో కలిసి మాట్లాడారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై బొమ్మిరెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతున్నట్లు నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. చుట్టపు చూపుగా వెంకటగిరికి వచ్చే వారు కూడా పట్టణ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా జరుగుతున్న అభివృద్ధికి సహకరిస్తే స్వాగతిస్తామని అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మంకు ఆనంద్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 2 : తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో జిల్లాలో బుధవారం నుంచి ధార్మిక కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులందరూ పాల్గొనాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ కో ఆర్డినేటర్ మల్లెల శ్రీహరి ఓ ప్రకటనలో కోరారు. నెల్లూరు బలిజపాళెం రామాలయంలో బుధ, గురువారాల్లో ఉపన్యాసాలు, భజనలు, 5వ తేదీ ఉదయం ఉపన్యాసం, కుంకుమ పూజ, హరికథ జరుగుతాయన్నారు. గూడూరు గుల్లపల్లి అరుంధతీయవాడ మాతా పరమేశ్వరి ఆలయంలో 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఉపన్యాసాలు, భజనలు, 12న ఉపన్యాసం, కుంకుమార్చన, హరికథ జరుగుతాయన్నారు. సైదాపురం మండలం గిద్దలూరు హరిజనవాడ చెన్నకేశవ స్వామి ఆలయంలో 16 నుంచి 18 వరకు ఉపన్యాసాలు, భజనలు, 19వ తేదీ ఉపన్యాసం, కుంకుమ పూజ జరుగుతాయని తెలిపారు. 18వ తేదీ శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణ సందర్భంగా నెల్లూరులోని టీటీడీ కల్యాణమండపంలో శ్రీవారి కల్యాణం జరుగుతుందన్నారు. 20వ తేదీ ఇందుకూరుపేట మండలం నిడుముసలి గిరిజనకాలనీ నాగమ్మ దేవాలయంలో ఉపన్యాసం, భజనలు, 22వ తేదీ వెంకటగిరిలోని శ్రీరామకృష్ణ ఇంగ్లీష్మ స్కూలులో ఉపన్యాసం, 23 నుంచి 25వ తేదీ వరకు ముత్తుకూరు మండలం జంగాల కండ్రిక లోని మహాలక్ష్మ ఆలయంలో ఉపన్యాసం, భజనలు జరుగుతాయన్నారు.

తంగేడుపూలతో పూజలు చేసి

గౌరమ్మా.. ఓ గౌరమ్మా!



- ఆధ్యాత్మిక పరంగా పూల వాడకం
- గొబ్బెమ్మల్లో అలంకరణ
- ఔషధ మొక్కగానూ వినియోగం

బాలాయపల్లి, జనవరి 2 : తంగేడు ఒక ఔషధ మొక్క. దీని శాస్త్రీయ నామం కేషాయా ఆరిక్యూలేటా. బంజరు భూము ల్లో, చిట్టడవుల్లో ఇది ఎక్కువగా పెరుగుతుంది. మొక్క అందంగా వుండి, బంగారు రంగులో గుత్తులుగా గుత్తులుగా పూలు పూస్తుంది. తొలకరి వానల అనంతరం ఈ పూలు దర్శనమిస్తాయి. వీటిని గొబ్బిపూలు అని కూడా అంటారు. ముఖ్యంగా సంక్రాంతి మాసంలో, ముగ్గులపై అలంకరించడం, పేడ ముద్దలపై గుచ్చి, గొబ్బెమ్మలుగా పెట్టడం చేస్తూ ఉంటారు. ఈ రకమైనా ఆచారం వీటికి దైవత్వం ఆపాదించడానికే.

● **తంగేడు విశేషాలు**

తంగేడు మొక్క రెండు మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. బహావార్షికమయి నందున, సంవత్సరం పొడవునా దొరుకుతంది. కణుపునకు ఒకటి వంతున సంయుక్త పత్రాలు ఏర్పాడతాయి. పత్రాలు చింతాకుల వలె ఉండి, కొంచెం పెద్దవిగా ఉంటాయి. ఫలాలు తప్పిడిగా, పొడవుగా ఏర్పడుతాయి. ఈ మొక్కను మెరక తంగేడు, తంగేడు, తుంగేర, గొబ్బిపూలు ... అని వివిధ పేర్లతో పిలుస్తారు. సంస్కృతంలో చరమరంగ లేక మాయాహరి, ఆవర్తకి, పీతకిలక, తిమిరిహరి అనే నామాలున్నాయి. ఆంగ్లంలో టానర్స్ కాషియా లేక టానర్స్ సెన్నా అని అంటాకె, ఇది సీపాల్పినియేసి అనే కుటుంటానికి చెందింది. ఈ మొక్క బెరడులో టాన్లి ఎక్కువగా ఉన్నాయి. మొక్క సమూలంలో బీటా సైటోస్టీరాల్, గ్లైకోసాడ్లు ఉన్నాయి. ఆయుర్వేదంలో మధుర, రూక్ష, పిత్త, వాత కఫ హార గుణాలున్నట్లు శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

వైద్య ఉపయోగాలు..

- అతిమూత్రవ్యాధి : కాండం మీది బెరడుతో సమంగా, నువ్వుల పిండి కలిపి, పూటకు ఒక చెంచాడు, రెండు పూటలా, ఒక మండలం రోజులు తీసుకుంటే దీర్ఘకాలంగా ఉన్న అతిమూత్ర వ్యాధి నియంత్రణలోకి వస్తుంది.
- మధుమేహ వ్యాధితో కలిగే అతిమూత్రవ్యాధికి మొగ్గలతో తయారు చేసిన కషాయంలో తేనె కలుపుకుని తాగితే మంచిది.
- గుండెదడ : విత్తనాలను వేయించి చూర్ణం చేసి కాఫీ గింజలతో కలిపి, కాఫీ చేసుకుని తాగితే, గుండె దడ తగ్గడమే కాక, దానితో వచ్చే నీరసం, కళ్ల తిరగడం తగ్గుతుంది.
- వీర్యవృద్ధి : లేత ఆకులు గుప్పెడు తీసుకుని, రెండు చిటికెల గవ్వపలుకుల బూడిద కలిపి, టాబ్లెట్స్ లాగా చేసి రోజుకు రెండు కడుపులోకి తీసుకుంటే వీర్యవృద్ధి కలిగి, సంతానం కలుగుతందని గిరిజన వైద్యం చెబుతోంది.
- పంటి నొప్పి : పంటి నొప్పి తగ్గడానికి కాండం టూత్ బ్రష్ లాగా చేసి వాగితే మంచిది.
- తెల్లబట్ట వ్యాధి తగ్గటానికి దీని వేరు బెరడు నూరి, ఆవు మజ్జిగలో కలిపి తీసుకుంటారు.
- పార్శ్వపు తలనొప్పికి... గుప్పెడు పత్రాలు. రెండు శేర్ల నీటిలో కషాయంగా కాచి, దాన్లో బాగా కాల్చిన రెండు ఇటుకరాళ్లు వేసి, దాంట్లో నుంచి వచ్చే ఆవిరిని, కణతలకు, ముఖానికి ఆవిరి పడితే పార్శ్వపు తలనొప్పి తగ్గుతుంది.
- రేచీకటి తగ్గడానికి.. పత్రాల రసం తీసి, దానిలో తెల్ల ఉల్లిపాయలు కలిపి నేతితో ఉడికించి, మండలం రోజులు, ఒక మోతాదు తీసుకుంటే, రాత్రిపూట చూపు మెరుగవుతుంది.
- కడుపునొప్పితో బాధపడే పిల్లలకు కాండం మీది బెరడుతో కాషాయం కాచి ఇస్తే తక్షణం ఉపశమనం కలుగుతుంది.
- విరిగిన ఎముకలకు, పట్టుగా తంగేడు ఆకులు వాడతారు. విరిగిన లేక బెణికిన ఎముకల భాగం సరిచేసి, తంగేడు పత్రాలు మెత్తగా నూరి, కోడిగుడ్డు తెల్ల సొనలో కలిపి, పైన పట్టుగా వేసి కట్టుకడతారు. దీని వలన వాపు తగ్గిపుండు పడకుండా త్వరగా అతుక్కుంటుంది.
- నోటి పూతతో బాధపడుతున్న పిల్లలకు పత్రాలు నూరి మాత్రలుగా చేసి ఇస్తే వారం రోజులకు పూత, పుండు తగ్గుతుంది.

పండుగ సందడి

‘నూతన’ ఆశయంతో..

- మా ఆలోచనలు ఆచరణలో పెడతాం
- ఉద్యోగం, సమాజసేవే లక్ష్యం
- కొత్త ఏడాదిన యువత మనోభావం

తరుణం

నెల్లూరు (క్యాంపస్), జనవరి 2 : ఎన్నో కొత్త ఆలోచనలు.. మరెన్నో లక్ష్యా లు.. ఇంకెన్నో ఆశయాలతో యువత నూతన సంవత్సరంలో అడుగు పెట్టింది. గతేడాది కాలగర్భంలో గ్రుున కరిగిపోయింది. దాని జ్ఞాపకాలు, అనుభవాలు, గుణపాఠాలు నెమరవేసుకుంటూ అప్పుడు నెరవేరని ఆశయ సాధనకు యువతీ, యువకులు, నడుంబిగించారు. నూతన సంవత్సరంలో కాలుమోపిన యువతను ‘ఆంధ్రజ్యోతి’ పలకరించింది. వారి ఇలా స్పందించారు.

స్వచ్ఛంద సంస్థను ప్రారంభిస్తా



ఈ ఏడాది నేను అనాథలకు, పేదలకు చేయూతనిచ్చేందుకు ఒక స్వచ్ఛంద సంస్థను ప్రారంభించాలని నిశ్చయించుకున్నా. కొత్త సంవత్సరాన దేవుణ్ని దాని గురించే కోరుకున్నా. సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు, సమాజంలో ఓ గుర్తింపు ఉండేందుకు స్వచ్ఛంధ సంస్థను నెలకొల్పుతా.

- కే విజయ్‌రాజా

గ్రూప్స్ లక్ష్యంగా కష్టపడతా



ఈ సంవత్సరంతో నా డిగ్రీ చదువు పూర్తవుతుంది. ఎలాగైనా గ్రూప్స్‌లో ఉద్యోగం సాధించాలన్నదే నా లక్ష్యం. ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు 2018 సంవత్సరాన్ని వేదిక చేసుకుంటా. డిగ్రీ చదువుతోపాటు పోటీ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించి 2019లో ఉద్యోగాన్ని సాధిస్తా. నేను యువభారత్ సేవక్‌లో పని చేస్తున్నాను. అందులో సమాజసేవ చేస్తుంటాను.

- సయ్యద్ ఇబ్రహీం

ఉద్యోగం సాధించడమే లక్ష్యం

నేను డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నా. ఈ సంవత్సరం కళాశాలలో జరిగే ప్రాంగణ ఎంపికలో ఐటీ సెక్టార్‌లో మంచి కంపెనీలో ఉద్యోగం సాధించాలన్నదే నా గోల్. అందు కోసం నిరంతరం శ్రమిస్తా.

- పీ ఉషారాణి

విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తా



విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సంవత్సరం నాయకులు, అధికారులతోపాటు ప్రజల దృష్టికి తీసుకెళతా. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ఓ విద్యార్థిగా కృషి చేస్తాను. నాతోపాటు మరెందరో విద్యార్థులను వారి హక్కుల కోసం పోరాడే ధైర్యాన్ని కలుగజేస్తాను. ఉద్యోగమే లక్ష్యం కాకుండా సమాజసేవలోనూ యువత ముందుండేలా ఈ సంవత్సరం కార్యక్రమాలు చేపడతా.

-ఎస్ మౌళి


రైల్వేలో ఉద్యోగమే లక్ష్యం



రైల్వేలో ఉద్యోగం సాధించడమే ఈ ఏడాది నా ముందున్న లక్ష్యం. దానిని నెరవేర్చుకునేందుకు జనవరి 1వ తేదీ నుంచే ప్రత్యేక దృష్టిసారించా. పలు రకాల పోటీ పరీక్షా పుస్తకాలను కొనుగోలు చేసి ఎక్కువ సమయం చదివేందుకు కేటాయిస్తున్నా. ఈ సంవత్సరం నా లక్ష్యం నెరవేరుతుందని ఆశిస్తున్నా.

- వీ విద్యావతి

ప్రథమ స్థానంలో నిలవాలి



డిగ్రీ సంవత్సరం రెండు సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడమే ఈ సంవత్సరం నా లక్ష్యం. దీని కోసం శ్రమిస్తాను. దీంతోపాటు ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలపైనా ప్రత్యేక దృష్టి సారిస్తా. సమయాన్ని వృథా చేయకుండా నా లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు కృషి చేస్తా.

- షేక్ ఆదీబా

జ్వరంతో టీడీపీ ఎస్సీ సెల్ నేత మృతి

చిట్టమూరు, జనవరి 2: టీడీపీ ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షుడు పా ముల ప్రసన్న (27) మంగళవారం జ్వరంతో మృతి చెందాడు. మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ అకస్మాత్తుగా స్పృహ తప్పాడు. స్థానికులు చికి త్స కోసం నెల్లూరుకి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు బంధువులు తెలిపారు. నెల క్రితమే ప్రసన్నకు వివాహం జరిగింది. టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు, ఎంపీపీ మంజులమ్మ, నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

- మూడు రోజులపాటు నిర్వహణ
- 13 జిల్లాల నుంచి 234 ప్రయోగాలు
- ప్రారంభోత్సవానికి హాజరుకానున్న మంత్రులు

నెల్లూరు (క్యాంపస్), జనవరి 2 : నెల్లూరులోని సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లోని పండిట్ నెహ్రూ ప్రాంగణంలో బుధవారం నుంచి రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం కానున్నది. ఈ కార్యక్రమాన్ని మంత్రులు మంత్రి గంటా శ్రీనివాసరావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ ప్రారంభించనున్నారు. మూడు రోజులపాటు ఈ ప్రదర్శన కొనసాగనుంది.



నెల్లూరు సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో శామ్యూల్

పదర్శనలో 234 ప్రయోగాలు

రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన జిల్లాలో తొలిసారి జరుగుతుంది. ఈ ప్రదర్శనలో 13 జిల్లాలకు చెందిన 234 నమూనాలను ఉంచనున్నారు. వీటిలో ఒక్కో జిల్లాకు విద్యార్థుల వ్యక్తిగత విభాగంలో ఆరు ప్రయోగాలు, గ్రూపు విభాగంలో ఆరు, ఉపాధ్యాయుల విభాగంలో ఆరు ప్రయోగాలు ఉంచనున్నారు.

వసతి, భోజన ఏర్పాట్లు

ఈ ప్రదర్శనలో పాల్గొనేందుకు తరలి వస్తున్న వివిధ జిల్లాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా మూడు రోజుల పాటు వసతి, భోజన సౌకర్యాలను విద్యాశాఖాధికారులు ఏర్పాటు చేశారు. బాలురు, ఉపాధ్యాయులకు సెయింట్ జాన్స్ పాఠశాలలో, బాలికలు, ఉపాధ్యాయినులకు సెయింట్ జోసఫ్ పాఠశాలలో వసతి, సౌకర్యాలు కల్పించారు.

విజయవంతానికి ప్రత్యేక కమిటీలు

ఈ ప్రదర్శనను విజయవంతం చేసేందుకు డీఈవో శామ్యూల్ 15 ప్రత్యేక కమిటీలను నియమించారు. ఈ కమిటీల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, ఎన్‌సీసీ విద్యార్థులు, మొత్తం 150 మంది ఉన్నారు. వీరిని జిల్లా సైన్స్ అధికారిణి రాధారాణితోపాటు డిప్యూటీ ఈవోలు, ఎంఈవోలు పర్యవేక్షిస్తుంటారు.

ప్రదర్శనలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ ప్రదర్శన ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుంది. అనంతరం 7గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి చివరిరోజు విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

విద్యార్థులకు ప్రత్యేక ప్రదర్శన

ఈ ప్రదర్శనను జిల్లాలో ఉన్న అన్నీ హైస్కూల్ విద్యార్థులను డివిజన్‌ల వారీగా వీక్షించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 3వతేదీ నెల్లూరు రూరల్, నెల్లూరు అర్బన్‌లో ఉన్న ఒకటి నుంచి 60 ప్రైవేటు హైస్కూళ్లు, 4వతేదీ గూడూరు డివిజన్, నెల్లూరు మున్సిపల్ హైస్కూళ్లు, 61 నుంచి 120 ప్రైవేటు పాఠశాలలు, 5వతేదీ కావలి డివిజన్, నెల్లూరులో ఉన్న ఎయిడెడ్ హైస్కూళ్లు, అర్బన్‌లోని 121 నుంచి 180 వరకు ప్రైవేటు హైస్కూళ్ల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించనున్నారు. ఇక సైన్స్ ఉపాధ్యాయులు 4వతేదీ ప్రదర్శనను కచ్చితంగా వీక్షించాలని డీఈవో శామ్యూల్ తెలిపారు.

జాతీయ స్థాయి ఎంపికలకు కమిటీ

రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపిన ప్రయోగాలను జాతీయస్థాయికి పంపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ అధికారులు, సైన్స్ సీనియర్ అధ్యాపకులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో పాల్గొననున్న 234 ప్రయోగాల నుంచి వ్యక్తిగతంలో 20, గ్రూపులో 15, ఉపాధ్యాయుల ప్రయోగాలలో 15, మొత్తం 50 ప్రయోగాలను దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేస్తారు. 5వతేదీ సాయంత్రం జరిగే ముగింపు సభలో జాతీయ స్థాయికి ఎంపికైన ప్రయోగాలను ప్రకటిస్తారు. ఈనెల 7వతేదీ హైదరాబాదులో ఈ ప్రదర్శన జరుగుతుంది.

డీఈవో పరిశీలన

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన బుధవారం ఉదయం 10.30గంటలకు జిల్లా మంత్రులతోపాటు విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారని డీఈవో శామ్యూల్ తెలిపారు. నగరంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో ప్రదర్శన పనులను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనను విజయవంతం చేస్తామన్నారు. 13 జిల్లాలకు సంబంధించి 11 జిల్లాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని, మరో రెండు జిల్లాలు విశాఖపట్నం, శ్రీకాకుళంలు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారిణి రాధారాణి, డిప్యూటీ ఈవో షామహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

'కోన' ఒక్కరోజు ఆదాయం రూ.11.68 లక్షలు



మాట్లాడుతున్న చైర్మన్ నానాజీ, ఆలయ ఈవో శ్రీరామమూర్తి

పెంచలకోన (రాపూరు) జనవరి 2 : పెంచలకోన ఆలయానికి ఆంగ్ల నూతన సంవత్సరాది ఒకే ఒక్కరోజు భక్తుల ద్వారా 11లక్షలా 68వేలా 661 రూపాయలు రాబడి వచ్చినట్లు ఆలయ ధర్మకర్తలిమండలి చైర్మన్ తానంకి నానాజీ, ఆలయ ఈవో శనగవరం శ్రీరామమూర్తి మంగళవారం ప్రకటించారు. తలనీలాల టికెట్ల ద్వారా 18వేలా 880రూపాయలు, శీఘ్రదర్శనం ద్వారా రూ.3లక్షలా 72వేలా 300, బ్రేక్ దర్శనం ద్వారా రూ.77వేలా 400, టోల్‌గేట్ ద్వారా రూ.34వేలా 590, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.4లక్షలా 52 వేలా 350లు, అన్నదానం ద్వారా రూ.1,69,849లు, కల్యాణం, చదివింపుల ద్వారా 9వేలా 74రూపాయలు రాబడి వచ్చినట్లు వారు తెలిపారు. ప్రత్యేక హుండీలను ఈ పర్యాయం ఏర్పాటు చేయలేదన్నారు.

ఆర్టీసీకి రూ. లక్షా ఐదు వేలు

రాపూరు ఆర్టీసీ డిపోకు జనవరి 1న కోన ప్రత్యేక బస్సుల ద్వారా లక్షా ఐదు వేల రూపాయలు రాబడి వచ్చినట్లు డిపో మేనేజరు ఫయాజ్ అహ్మద్ తెలిపారు.

విషజ్వరంలో విద్యార్థిని మృతి

తడ జనవరి 2: మండలంలోని రామాపురానికి చెందిన 9వ తరగతి చదువుతున్న పీ.సుజి (14) విషజ్వరంతో మంగళవారం మృతి చెందింది. వారం రోజులుగా విషజ్వరంతో బాధపడుతున్న బాలికకు జ్వరం తీవ్రత ఎక్కువకావడంతో చెన్నైలోని స్టాండ్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలియజేశారు. సదరు బాలిక తమిళనాడులోని 9వ తరగతి చదువుతుంది.

టాస్క్‌ఫోర్స్‌కు ఆత్మకూరు సీఐ అటాచ్

నెల్లూరు (క్రైం) : ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలిని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్ చేస్తూ ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరులో ఇటీవల ప్రభుత్వాధికారులపై స్థానిక నేతలు దాడులకు పాల్పడిన కేసులో ఎస్పీ రామకృష్ణ సీఐ, ఎస్ఐలకు చార్జిమెమోలు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా సీఐని స్థానిక విధుల నుంచి తప్పించి తాత్కాలికంగా టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. విధుల్లో హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు

అనంతసాగరం, జనవరి 2: మండలంలోని వరికుంటపాడు గ్రామంలో ఒక విద్యుత్ స్తంభం వద్ద మూడు అడుగుల ఎత్తులో ప్రమాద భరితంగా ఫీజు వైర్లు ఉన్నప్పటికీ విద్యుత్‌శాఖాధికారులు ఆ ప్రాంతంలో రక్షణ చర్యలు చేపట్టలేదు. విద్యుత్‌తో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందని స్థానిక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మూగజీవాలు విద్యుత్‌షాక్‌తో మృత్యువాతపడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

సంక్షిప్తం

నేడు కంపసముద్రంలో శాంతిహోమం

మర్రిపాడు, జనవరి 2: మండల పరిధిలోని కంపసముద్రం గ్రామంలో బుధవారం శ్రీకృష్ణుని ఆలయం వద్ద శాంతిహోమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించి 41 రోజులు పూర్తయిన తరుణంలో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. హోమానికి ఎమ్మెల్యే గౌతంరెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

చిరమన ఆలయంలో అన్నాభిషేకం

ఏఎస్‌పేట, జనవరి 2: మండల పరిధిలోని చిరమన గ్రామంలో శ్రీకామాక్షి సమేత చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శివముక్కోటి సందర్భంగా అన్నాభిషేకం కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు సింహపురి హాస్పిటల్ ఛైర్మన్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డి దంపతులు, రాజవోలు సొసైటీ ఛైర్మన్ నారసింహారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితులు రాజశేఖర్‌శర్మ, అర్చకులు సురేష్ నిర్వహించారు. ఆరుద్రనక్షత్రంలో శివముక్కోటి సందర్భంగా చిదంబరం శివాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అన్నాభిషేకం కార్యక్రమాన్ని ఆలయంలోని చంద్రమౌళేశ్వరస్వామికి ప్రత్యేకంగా చేశారు. ఈ సందర్భంగా పలు పలు ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.



పీడీ మధుసూదన్‌రావును అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

గ్రిగ్ పోటీల్లో సంగం విద్యార్థుల ప్రతిభ

సంగం, జనవరి 2: నియోజకవర్గ స్థాయిలో జరిగిన గ్రిగ్స్‌మెమోరియల్ పోటీల్లో సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. ఏడు అంశాల్లో జరిగిన పోటీల్లో నాల్గింటిలో విన్నర్‌గాను, మరో మూడింటిలోను రన్నర్స్‌గా విజయకేతనం ఎగురవేశారు. పీడీగా బాధితలు చేపట్టిన అతితక్కువ కాలంలోనే శిక్షణ ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించిన పీడీ మధు సూదన్‌రావును ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి అభినందించారు. ఇటీవల ఆత్మకూరులో జరిగిన గ్రిగ్స్‌పోటీల్లో సాఫ్ట్‌బాల్ సీనియర్, జూనియర్ విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించారు. షటిల్, షార్ట్‌ఫుట్‌లోను ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. కబడ్డీ, మరో రెండు విభాగాల్లో రన్నర్స్‌గా నిలిచారు. పీడీ మధుసూదన్‌రావును మంగళవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు.

పోలవరంతో కరువు రహిత జిల్లాగా నెల్లూరు

మాజీ మంత్రి ఆనం

చేజర్ల, జనవరి 2: పోలవరం ద్వారా సముద్రంలో వృధాగా వెళ్లే 300 టిఎంసిల నీటిలో కొంతనీటిని సోమశిల ప్రాజెక్టుకు చేర్చి నెల్లూరు జిల్లాను కరువురహితంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఏపీఐఐసీ ఛైర్మన్ కృష్ణయ్యతో కలిసి మంగళవారం చేజర్ల మండలంలోని పెళ్లేరు, ఆదురుపల్లి గ్రామాల్లో నిర్వహించిన సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా మెట్టభూములు మాగాణి భూములుగా చేసిన ఘనత చంద్రబాబునాయుడు దేనన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రతి ఎకరాకు నీటిని అందించే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50 యూనిట్ల లోపు ఉచితంగా విద్యుత్ అందచేస్తుందన్నారు. టీడీపీ పని చేసే ప్రభుత్వమని, ఇందుకు నిదర్శనం రాష్ట్రం రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నా రూ.26 వేల కోట్ల రుణమాఫీ చేసి ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. గత ఎన్నికల్లో రుణమాఫీ చేయడానికి వీలులేదన్న వైసీపీ అధినేత జగన్‌కి ఇప్పటికైనా ప్రభుత్వం అందచేసే సంక్షేమ పథకాలతో కనువిప్పుకావాలన్నారు. బాలింతలు, గర్భవతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో పాటు మృతి చెందిన అనంతరం సుదూరప్రాంతాలకు తీసుకెళ్లేందుకు మహాప్రస్థానం పేరుతో మంచి పథకాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తూ చెప్పిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారన్నారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు పేదప్రజల ఆశయాలకు అనుగుణంగా అధికారయంత్రాంగాన్ని పని చేయించడమే జన్మభూమి-మాఊరు కార్యక్రమ ఉద్దేశ్యమని పేర్కొన్నారు.



ఆదురుపల్లి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

వైఎస్‌ఆర్ ప్రభుత్వంలో పింఛన్ రూ.2 వేలు

ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి

మండలంలోని ఆదురుపల్లిలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో రూ.200 పింఛన్ ఇచ్చేవారని, ప్రస్తుతం రూ.1000 ఇస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజల శ్రేయస్సు కోసం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.2 వేలు ఇచ్చేలా వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రతిపాదనలు చేశారని పేర్కొన్నారు. పేదప్రజల కోసం నవరత్నాల పేరుతో అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. అధికారులు చిత్తశుద్ధితో పార్టీలకతీతంగా విధులు నిర్వహించాలన్నారు.

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

ఏపీఐఐసీ ఛైర్మన్ డాక్టర్ కృష్ణయ్య

ప్రభుత్వం అందచేసే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేక అధికారి, ఏపీఐఐసీ ఛైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రప్రభుత్వం మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలు చేరవేసి అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం నూతన రేషన్‌కార్డులు, రైతురుణమాఫీ పత్రాలు, చంద్రన్నకానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో బాపిరెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, జడ్పీటీసీ సల్మాన్‌షరీన్, తాళ్లూరు గిరినాయుడు, మోదేపల్లి నవకృష్ణచౌదరి, కొమ్మిసిద్దుల్ నాయుడు, పీర్ల పార్థసారధి, చీర్ల వెంకటేశ్వర్లు, తహసీల్దారు హమీద్, ఎంపీడీవో మాణిక్యం, పలు శాఖల అధికారులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆనందమే చంద్రన్న లక్ష్యం

ఆత్మకూరు, జనవరి 2: రాష్ట్రంలో పేదప్రజల ఆనందమే చంద్రన్న లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, నిరుపే దలందరు సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రన్నకానుకల పంపిణీకి శ్రీకారం సర్పంచుల సంఘం అధ్యక్షు లు, టీడీపీ మండల ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెర్లోయ డవల్లి, నల్లపరెడ్డిపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వ హించారు. చెర్లోయడవల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విపులీకరించారు. అనంత రం లబ్ధిదారులకు చంద్రన్నకానుకలు, పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జితహ సీల్దారు సీహెచ్ సుబ్బయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు, జన్మభూమికమిటీసభ్యులు పాల్గొన్నారు.

మర్రిపాడు : మర్రిపాడులో మొదటి రోజునే అధికారులు నిరాశ చెందారు. మండలంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మావూరు గ్రామసభలకు ప్రజల వద్ద నుంచి స్పందన కరువైంది. మండలాధికారులు మూడు టీమ్‌లుగా ఏర్పడి మండలపరిధిలోని కంద్రిక, చాబోలు, శింగనపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ తరుణంలో అన్ని శాఖల అధికారులు మాత్రం హాజరయ్యారే తప్ప ప్రజలు రాలేదు. దీంతో సభలు వెలవెలబోయాయి. సమస్యల్లో ప్రధానంగా నీటి సమస్య, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. చేసేదేమి లేక అధికారులు వెనుతిరిగారు. కంద్రిక జన్మభూమి సభకు ప్రత్యేక అధికారి సుబ్రమణ్యేశ్వరరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో చంద్రశేఖర్, డీటీ రవికుమార్, తదితర శాఖల మండలాధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంగం : మండలంలోని అన్ని గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమము మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైయింది. జండాదిబ్బ, అన్నారెడ్డిపాళెంలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి తహశీల్దారు, ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల జన్మభూమి టీం హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నారెడ్డిపాళెం సర్పంచు పోలయ్య అధ్యక్షతన జరిగింది. తరువాత కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, రుణ మాఫీ పత్రాలు, చంద్రన్న భీమా కార్డులను పంపిణీ చేశారు. రేషన్‌కార్డులు, పింఛన్‌లు తదితర అంశములపై అధికారులకు గ్రామస్థులు అర్జీలు అంద జేశారు. మండల ప్రత్యేకాధికారి అనురాధ, తహశీల్దారు షఫిమాలిక్, ఎంపీడీవో రఫిఖాన్, ఏఈలు మన్మధరావు, రాజారావు, శ్రీనివాసులురావు, శివకుమార్‌రెడ్డి, ఎంఈవో హనుమయ్య, ఏపియం సుజాత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, వైద్యాధికారి కామాక్షయ్య, పశువైద్యాధికారి జయకుమార్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

ఏఎస్‌పేట : సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దారు నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని పందిపాడు గ్రామంలో ఐదవ విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సుబ్బారెడ్డి, నాయకులు అల్లంపాటి వెంకటకృష్ణారెడ్డి తమ గ్రామ రహదారి అధ్వానంగా తయారై ఉందని, తాగునీటి సమస్యతో పాటు ఉత్తరకాలువ నీటిని కేవలం ఐదు గంటలు మాత్రమే చెరువుకు అందించడంతో సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెరువుకు ఉత్తరకాలువ నీరు అందించాలని, వీధిలో అడ్డంగా విద్యుత్‌స్థంభాలను తొలగించడంతో పాటు వేలాడుతున్న తీగలను సరిచేయాలన్నారు. అనంతరం పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గర్భిణులకు పౌష్టికాహారం అందించడంతో పాటు సీమంతాలు నిర్వహించారు. పలు అధికారులు గర్భవతులకు ఫలహారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసులు, ఏవో శ్రీహరిగౌడ్, ఎంఈవో జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి, హెచ్‌ఈవో వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కోటిరెడ్డి, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పొనుగోడు గ్రామంలో ఎంపీడీవో రమణయ్య ఆద్వర్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీలను స్వీకరించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఆత్మకూరు, జనవరి 2: రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులకు అందేలా ప్రత్యేక దృష్టిసారించామని మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 22, 13, 14 వార్డులకు సంబంధించి పేరారెడ్డిపల్లి పాఠశాల, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఐదవ విడత జన్మభూమిలో సమాజ, కుటుంబ వికాసం, తదితర అంశాలను ప్రధానంగా చేర్చారని తెలిపారు. ప్రభుత్వ నిబంధ నల మేర ధరఖాస్తు చేసుకున్న ప్రజలకు రేషన్‌కార్డులు మంజూరయ్యా యన్నారు. అదేక్రమంలో త్వరలో నూతనంగా పింఛన్లు సైతం మంజూ రయ్యారన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్నకానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు ఆటల పోటీలు, క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహు మతులు పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సాయంత్రం పట్టణంలో ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడి జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలలో బీసీ సంక్షేమ సహాయశాఖ అధికారి వై.నరసారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ, వైస్‌ఛై ర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఏఎంసీ మాజీ వైఎస్ ఛైర్మన్ చండ్రా వెంకటసుబ్బా నాయుడు, కౌన్సిలర్లుమంజూష, దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ ఖాదర్‌బాష, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మిరెడ్డి, అధికారులు, జన్మభూమికమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభయాంజనేయుడికి ఆకుపూజ

ఆత్మకూరు, జనవరి 2: మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ జంక్షన్‌లో వెలసి ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పత్రపూజ నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు. హనుమాన్ చాలీసా పఠించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి స్వామి వారి భజనలు చేశారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.



టీడీపీ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి

చేజర్ల, జనవరి 2: తెలుగుదేశం ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్రప్రధానకార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆదురుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గురుకుల పాఠశాల ఏపీఐఐసీ ఛైర్మన్ కృష్ణయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని బాలికలు విద్యను అభ్యసించాలంటే సుదూరప్రాంతాలకు వెళ్లి చదువుకునే పరిస్థితిలో లేని నేపథ్యంలో వారికి వెసులుబాటుగా గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదురుపల్లి, ఆత్మకూరు, సోమశిలలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యకు ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు. రూ.12 కోట్లతో ఆత్మకూరు గురుకుల పాఠశాల, రూ.15 కోట్లతో ఆదురుపల్లి గురుకుల పాఠశాల, రూ.12 కోట్లతో సోమశిల గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు హసనాపురం, సంగం మండలాల్లో రూ.6 కోట్లతో రెండు ఐటిఐ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో రెండు పాలిటెక్నికల్ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. ఆదురుపల్లిలో రూ.15 కోట్లతో గురుకుల పాఠశాల నిర్మితమైందని, అయితే మరో రూ.1.70 కోట్లతో తాగునీటి సరఫరా అందించి సంపూర్ణస్థాయిలో అన్ని వసతులతో రానున్న విద్యాసంవత్సరానికి బాలికల గురుకుల పాఠశాల సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాపిరెడ్డి, సాంఘీకసంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాంట్రాక్టర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



ఆదురుపల్లిలోని గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఆనం, ఏపీఐఐసీ ఛైర్మన్ కృష్ణయ్య

సంక్షిప్తం



ఖోఖో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు ఆటల పోటీలు

అనంతసాగరం, జనవరి 2: మండలంలోని పడమటికంభంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మ్యూజికల్‌ఛైర్స్, ఖోఖో, తదితర ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ప్రధానోపాధ్యాయుడు గఫూర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతసాగరంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యోగాపై ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.



వంటసామగ్రిని అందచేస్తున్న సర్పంచ్ సుబ్బారెడ్డి, తహసీల్దారు నాగరాజు

వంటసామగ్రి పంపిణీ

ఏఎస్‌పేట, జనవరి 2: మండలంలోని పందిపాడు గ్రామ అంగన్‌వాడీ కేంద్రానికి మంగళవారం సర్పంచ్ సుబ్బారెడ్డి వంటసామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రతి రోజు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని, వారికి అక్షరాలు దిద్దించడంతో పాటు స్వేచ్ఛగా ఆడుకునేందుకు సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగన్‌వాడీలో పలు సౌకర్యాలు కల్పించడం కోసం వంటపాత్రలు, గ్యాస్ సిలిండర్, వాటర్‌క్యాన్, తదితర సామాగ్రిని అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి, టీడీపీ నాయకులు అల్లంపాటి కృష్ణారెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ ప్రవక్త వస్తువుల ప్రదర్శన

ఏఎస్‌పేట, జనవరి 2: మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ ఖాజానాయబే రసూల్ దర్గా ఆవరణంలో మంగళవారం మహమ్మద్‌ప్రవక్త వారి ప్రియశిష్యుల 120 వస్తువులను దర్గా సజ్జాదా ముతవలి షాగులాంనక్షబంద్ హఫీజ్ పాషా ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ప్రత్యేకంగా భక్తుల దర్శనార్థం హైదరాబాద్ నుంచి ప్రవక్త జపమాల, వస్త్రాలు, గలేపాలు, తదితర విలువైన 120 వస్తువులను తెప్పించి ప్రదర్శనకు ఉంచామన్నారు. భక్తులు వస్తువులను దర్శించుకుని పుణ్యఫలం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



కండలేరు కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి

నీరందించకుంటే పోరాటానికి సిద్ధం

చేజర్ల, జనవరి 2: కండలేరు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు ప్రవహిస్తున్నా మండలంలోని ఏటూరు గ్రామానికి నీరందించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానికులతో కలిసి నీటి సరఫరా కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 1500 ఎకరాల్లో వరి పండిస్తున్నారని నీరందించకుంటే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మూడు రోజుల్లోపు నీరందించేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోతే రైతులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గ్రిగ్ పోటీల్లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ



గ్రిగ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అనంతసాగరం, జనవరి 2: ఆత్మకూరులో జరిగిన 96వ గ్రిగ్ మెమోరియల్ పోటీల్లో అనంతసాగరంలోని శాంతినికేతన్ విద్యార్థులు ప్రతిభ చాటారు. జూనియర్ బాలికల విభాగంలో కబడ్డీ పోటీల్లో ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నారు. విద్యార్థి షాజిద్ 800 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచాడు. 200 మీటర్ల పరుగుపందెంలో విద్యార్థి మల్లికార్జున ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం పాఠశాల డైరెక్టర్ గోలి ప్రభాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

అనంతసాగరం, జనవరి 2: ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ పేదల అభివృద్ధే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ రాపూరు సుందరరామిరెడ్డి తెలిపారు. మంగళవారం ముస్తాపురం, ఉప్పలపాడులో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు అందచేశారు. ప్రతి ఇంట్లో తప్పని సరిగా మరుగుదొడ్డి ఉండాలని, నిర్మించుకున్న వారు వినియోగించుకోవాలని ప్రత్యేక అధికారి మహేశ్వరయ్య ప్రజలకు సూచించారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ముస్తాపురంలో ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, ఉప్పలపాడులో తహసీల్దారు చెంచుకృష్ణమ్మ గ్రామసభలు నిర్వహించగా మండలస్థాయి అధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ముస్తాపురంలో కొత్తరేషన్‌కార్డులు అందచేస్తున్న రాపూరు సుందరరామిరెడ్డి

జన్మభూమిని బహిష్కరించిన గ్రామస్థులు

రెవెన్యూ సిబ్బంది రాలేదని నిరసన

అనంతసాగరం, జనవరి 2: మండలం లోని వరికుంట పాడులో మంగళవారం జరిగిన జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని గ్రామస్థులు బహిష్కరించారు. అనంతసాగరం ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు, గ్రామ ఉపసర్పంచ్ బోయిళ్ల యల్లమ్మ, మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి రెవెన్యూఅధికారులు గైర్హాజరుకావడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వెల్లిబుచ్చారు. కార్యక్రమం నుంచి బయటకు వచ్చిన ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఖాళీకుర్చీలే దర్శనమిచ్చాయి. సమాచారాన్ని ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు ఉన్నతాధికారులకు తెలియజేయడంతో గ్రామ వీఆర్‌వో దేశాయి 11.45 గంటల సమయంలో విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానికులు విలేకరుల ఎదుట ఆవేదన వెళ్లగక్కారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, చాలామందికి రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు కూడా లేవని ఆరోపించారు. గత కొంతకాలంగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పక్షపాత వైఖరి అలంబిస్తున్నారని ఆరోపించారు. మండలస్థాయిఅధికారి వస్తేనే తాము కార్యక్రమానికి హాజరవుతామనివారు ఆందోళనకు దిగారు. దీంతో అనంతసాగరం డిప్యూటీతహసీల్దారు హాజరయ్యారు. రెవెన్యూ సిబ్బంది గైర్హాజరుపై స్థానికులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్న అరకొర మందితో కార్యక్రమాన్ని అధికారులు మమ అనిపించారు.



సిబ్బంది రాలేదని నిరసన తెలుపుతున్న స్థానికులు

సంక్షిప్తం

కోర్టుకు 'రేవ్' నిందితులు

ఓజిలి, జనవరి 2: మండలంలోని చిలమానుచేను వద్ద అదుపులోకి తీసుకున్న రేవ్ పార్టీ నిందితులను మంగళవారం ఓజిలి పోలీసులు కోర్టుకు తరలించారు. వీరిలో ఏడుగురు మహిళలు, 17 మంది పురుషులు ఉన్నారు. కోర్టులో హాజరుపరిచిన వీరికి న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ విజయ కుమార్ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా ఉపేక్షించవద్దని వాకాడు సీఐ సత్యనారాయణ ఎస్ఐలకు సూచించారు.

యువకుడి ఆత్మహత్య

గూడూరు, జనవరి 2: స్థానిక రైల్వేస్టేషన్‌లోని వాటర్ వర్క్స్ బావిలో మంగళవారం ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. స్థానికుల కథనం మేరకు కడప జిల్లా రామచోటికి చెందిన వెంకటపతి అలియాస్ వెంకటరమణ(35) గత కొంతకాలంగా స్థానిక రైల్వేస్టేషన్‌లో న్యూస్ పేపర్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వాటర్ వర్క్స్ బావిలో మోటారు విద్యుత్ తీగలకు ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతదేహాన్ని బట్టి రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒకటో పట్టణ పోలీసులు స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా, ఎవరైనా హత్య చేసి ఉరి వేశారా అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

చోరీపై క్లూస్‌టీం పరిశీలన



సంగం, జనవరి 2: మండలంలోని గాంధీ జనసంఘం సర్పంచు మానికల సుజాత ఇంటిలో జరిగిన చోరీపై క్లూస్‌టీం మంగళవారం పరిశీలించారు. 1వ తుది రాత్రి గాంధీజనసంఘం సర్పంచు సుజాత ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలకొట్టి చోరీకి పాల్పడిన విషయం విదితమే. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న సంగం పోలీసులు క్లూస్ టీంకు సమాచారం అందించారు. క్లూస్‌టీం సంఘటనా ప్రదేశంలో ఉన్న మద్యం బాటిల్లపై వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టీడీపీ నాయకులు గాంధీ జనసంఘం సర్పంచు సుజాత ఇంటిలో చోరీ జరిగిన విషయం తెలుసుకున్న ఆత్మకూరు టీడీపీ ఇన్‌చార్జి ఆనం రామనారాయణరెడ్డి గాంధీజనసంఘం వచ్చి సర్పంచుని పరామర్శించి చోరీపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన చోరీపై విచారణ చేసి నిందుతులను గుర్తించి అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఆయన వెంట ఏపీఐఐసీ కృష్ణయ్య, టీడీపీ నాయకులు గిరినాయుడు, స్థానిక నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

'ఎర్ర' దొంగలు

దొరికారు!



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఓఎస్డీ విఠలేశ్వర్, వెనుక నిందితులు

- అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్టు
- అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- 354 కేజీల ఎర్రచందనం దుంగల స్వాధీనం

నెల్లూరు (క్రైం) జనవరి 2: ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆదేశాలతో క్రైమ్ ఓఎస్డీ విఠలేశ్వర్ ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఎర్రచందనం అక్రమ రవాణాపై దాడులు చేశారు. మూడు మండలాల్లో ఏకకాలంలో దాడులు చేపట్టి 14 మంది అంతర్రాష్ట్ర, స్థానిక స్మగ్లర్లను అరెస్టుచేశారు. వారి వద్ద నుంచి రూ.55లక్షల విలువైన 554 కేజీల బరువుండే 33 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్ర పోలీసు సమావేశ మందిరంలో ఓఎస్డీ విలేఖరుల తో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.

8 అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్టు

జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు ఎర్రచందనాన్ని తరలిస్తున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్లను పోలీసులు పట్టుకున్నారు. రాపూరు పరిధిలో ఎస్ఐ బగ్గ లక్షణరావు ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో కడపజిల్లా గోపవరం మండలం, బెడుసుపల్లికి చెందిన మల్లు సుబ్బారెడ్డి, ఒర్లపల్లికి చెందిన బండి ఓబులేసు, అనకర్ల చిన్నయ్యతో పాటు ఉదయగిరి మండలం దుర్గంపల్లికి చెందిన గడ్డం మల్లిఖార్జునను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 182 కేజీల బరువుండే 10 ఎర్రచందనం దుంగలు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఉదయగిరి పరిధిలో ఎస్ఐ నక్కా ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో రాపూరుమండలం తెగచర్లకి చెందిన వడ్డపల్లి చిన్నయ్య అలియాస్ చిన్నా, నగరంలోని పొదలకూరురోడ్డు వెంగళరావునగర్‌కు చెందిన సాతూరు దానవేలు, వేదాయపాళెం న్యూమిలటరీ కాలనీకి చెందిన బోగాల ప్రశాంత్, కొత్తూరు రాజీవ్ స్వగృహకాలనీకి చెందిన పుట్టా శివశంకర్, రాపూరుమండలం పంగిలికి చెందిన దాదినేని సురేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 166 కేజీల బరువుండే 13 ఎర్రచందనం దుంగలను, 3 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. సోమశిల పరిధిలో జరిగిన దాడుల్లో ఎస్ఐ పలగాని జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కడపజిల్లా సిద్దవరం మండలం భాకరాపేటకు చెందిన సామర్ల బాలచంద్ర, పీపీ కుంటకు చెందిన ఏరుపోతు వెంకటయ్య, ఒర్లోపల్లికి చెందిన కనగాల వెంకటయ్య, ఉదయగిరిమండలం దుర్గంపల్లికి చెందిన బకీరు బుజ్జయ్య, రాపూరు మండలం పంగిలికి చెందిన సంగటి మహేంద్రలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 206 కేజీల బరువుండే 10 ఎర్రచందనం దుంగలను, 3సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

8 స్మగ్లర్ల కదలికలపై నిఘా : ఓఎస్డీ

ఎర్రచందనం స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి ఆస్తులను కూడా సీజ్ చేస్తున్నామని ఓఎస్డీ విఠలేశ్వర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా సహకరించి స్మగ్లింగ్ ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు వాట్సాప్ 9390777727 నెంబరుకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో రాపూరు, ఉదయగిరి, సోమశిల ఎస్ఐలు బగ్గ లక్ష్మణరావు, నక్కా ప్రభాకర్, బలగాని జగన్‌మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మనుబోలులో భారీ చోరీలు

- రెండు గంటల్లో నాలుగిళ్లల్లో దోపిడీ
- 73 సవర్ల బంగారం, రూ.5 లక్షల నగదు అపహరణ
- బొమ్మిరెడ్డి ఇళ్లే టార్గెట్
- భయాందోళనలో స్థానికులు
- త్వరలోనే కేసును ఛేదిస్తాం
- డీఎస్పీ రాంబాబు

మనుబోలు, జనవరి 2: మనుబోలులో సోమవారం అర్ధరాత్రి దొంగలు బీ భత్సం సృష్టించారు. రెండు గంటల్లో నాలుగిళ్లలో చోరీకి పాల్పడ్డారు. బొమ్మిరెడ్డి వాళ్ల ఇళ్లనే టార్గెట్‌గా చేసుకుని ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. దీంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కేసును త్వరలోనే ఛేదిస్తామని డీఎస్పీ రాంబాబు తెలిపారు. పోలీసుల కథనం మేరకు, సోమవారం అర్ధరాత్రి మనుబోలు పడమరవీధిలో మూడు ఇళ్లు, దళితవాడలోని మరో ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడ్డారు. మూడిళ్లలో భారీగానే సొత్తు, సొమ్ము చోరీకి గురికావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మూడిళ్లలో కలిసి బాధితుల చెప్పిన వివరాల మేరకు, 68 సవర్ల బంగారం, 5లక్షల నగదు దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. క్లూస్ టీమ్ పోలీసులు వచ్చి చోరీల జరిగిన ఇళ్లలో వేలిముద్రలు సేకరించారు.

● బొమ్మిరెడ్డి ఇళ్లే టార్గెట్

స్థానిక పడమరవీధిలో ఉన్న బొమ్మిరెడ్డి వంశానికే చెందిన మూడిళ్లనే టార్గెట్ చేసుకున్నారు చోరులు. మూడిళ్లలో వరుసచోరీలు జరిగాయి. బొమ్మిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి రాత్రి 11గంటల వరకు రామమందిరంలో భజన చేసి పాత ఇంట్లోకి వచ్చి 12 గంటల వరకు అక్కడే నిద్రించాడు. దోమలు ఎక్కువగా ఉండడంతో ఇంటికి తాళం వేసి కొత్త ఇంటికి వెళ్లి నిద్రపోయాడు. 2.30నిమిషాలకు ఆయన భార్య శాంతమ్మ పాతింట్లో ఉన్న మరుగుదొడ్డికి వచ్చి వెళుతూ ఇంటివైపు చూడగా తలుపులు తీసి ఉండడంతో కేకలు వేసి కుటుంబసభ్యులను నిద్రలేపింది. పక్కనే ఉన్న రామసుబ్బారెడ్డి ఇంట్లోను చోరీ జరిగింది. రామసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులంతా కింద ఇంటికి తాళం వేసి పైన ఇంట్లో నిద్రిస్తున్నారు. రెండు గంటల ప్రాంతంలో మూత్రశాలకు వెళ్లాలని తలుపు తీయబోగా బయట గొళ్లెం పెట్టిఉంది. ఇంట్లో ఉండగా బయట ఎవరు గొళ్లెం పెట్టారని అనుమానంతో ఫోన్‌ద్వారా ఇంటిపక్కన వారిని నిద్రలేపారు. వారు కర్రలతో దొంగలను తరిమేందుకు బయటకు రాగా రామసుబ్బారెడ్డి కింద ఇంటి తలుపులు తీసి ఉండడంతో దొంగలు గొళ్లెంపెట్టి వెళ్లారని గుర్తించి పైన స్థానికులు ఇంటికి పెట్టిన గొళ్లెం తీశారు. అలాగే బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఇంట్లో దొంగల ముఠా చోరీలకు పాల్పడింది. రెండు రోజులుగా మధురెడ్డి ఇంటికి తాళాలు వేసి నెల్లూరులో ఉంటున్నారు. దీంతో చోరులు సునాయాసంగా మధురెడ్డి ఇంట్లో చోరీలు చేశారు. కింద ఇంట్లో, పైన ఇంట్లో అన్నీ తలుపులు ధ్వంసం చేశారు. రెండుగంటలకే చోరీలు జరిగిన విషయాన్ని గుర్తించిన స్థానికులు, బాధితులు సమాచారాన్ని పోలీసులకు అందించారు. దీంతో ఎస్ఐ శ్రీనివాసరెడ్డి, ఏఎస్ఐ సుబ్బారావులు బాధితుల ఇళ్లను పరిశీలించారు. చోరులకోసం పొలాల వెంబడి, రైల్వే ట్రాక్ వరకు కలియతిరిగారు.

● త్వరలోనే కేసును ఛేదిస్తాం

ఇళ్లు వదిలి ఊర్లకు వెళ్లే వారు చాలా అప్రమత్తంగా ఉండాలి. ఇళ్లకు తాళం వేసిన సమాచారాన్ని పోలీసులకు తెలపాలి.అలాగే ఇంట్లో విలువైన బంగారం, వెండి, నగదు ఉంచకుండా బ్యాంకుల్లో లాకర్లలో భద్రం చేసుకోవాలి. త్వరలోనే చోరీల కేసులను ఛేదిస్తాం. మనుబోలులో రాత్రి పూట గస్తీలు పెంచి చోరీలు జరగకుండా అరికడతాం.

\- గూడూరు డీఎస్పీ రాంబాబు



బీరువాలో లాకర్లు తొలగించిన దుండగులు



పొలాల్లో దొంగలు వదిలిన కార్డులు



డీఎస్పీ ఎదుట రోదిస్తున్న బాధితులు

బంగారు వ్యాపారి అదృశ్యం



నెల్లూరు (క్రైం) జనవరి 2 : నూతన సంవత్సర వేడుకలకు వెళ్లిన బంగారు వ్యాపారి తిరిగి ఇంటికి రాలేదు. ఈ క్రమంలో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నెల్లూరు సంతపేట కట్టెంపూడివారివీధిలో నివాసం ఉంటున్న గాదంశెట్టి నాగార్జున అలియాస్ నాగు మండపాలవీధిలోని జైన్ ఆలయం ఎదుట బంగారు దుకాణం నిర్వహిస్తు న్నాడు. డిసెంబరు 31వతేదీ ఉదయం వెళ్లిన నాగార్జున సాయంత్రం నూతన సంవత్సర వేడుకలకు హాజరై ఆలస్యంగా వస్తానని కుటుంబసభ్యులకు తెలిపాడు. రాత్రి 12 గంటల సమయంలో భార్య భార్గవి ఫోన్ చేయగా శుభాకాంక్షలు తెలియచేసి ఫోన్ పెట్టేశాడు. జనవరి 1వతేదీ ఉదయం కూడా ఇంటికి రాకపోవ డంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్చాఫ్ వచ్చింది. దీంతో నాగార్జున తండ్రి ప్రసాదరావు వెంటనే బంధువులు, స్నేహి తులు, సన్నిహితులను విచారించినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో వారు మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కావలి ఎమ్మెల్యేపై ఫిర్యాదు

జలదంకి, జనవరి 2 : కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన అనుచరులపై సోమవారం రాత్రి 10:30 గంటల సమయంలో జలదంకి పెద్ద చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు దేవరపల్లి కోటారెడ్డి ఫిర్యాదు చేశారు. జలదంకి చిప్పలేరు ఫైబర్ చెక్‌డ్యాం గేట్లు రెండింటిని ఎమ్మెల్యే తీసుకెళ్లారని, దీంతో చెక్‌డ్యాంలోని నీరంతా వెళ్లిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫలితంగా జలదంకి పెద్ద చెరువు కింద ఏటి కాలువకు సాగు నీరు నిలిచిపోయిందన్నారు. అయితే, ఫిర్యాదు చేసిన వ్యక్తికి ఆ సంఘటనకు సంబంధం లేదని, సంబంధిత అధికారులు ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

అమ్మోర్లకు తిరునాళ్ల

- పోటెత్తిన భక్తజనం
- భక్తిశ్రద్ధలతో పొంగళ్లు
- అలరించిన సంగీత విభావరి

అల్లూరు, జనవరి 2 : అల్లూరు వాసుల ఆధ్వర్యంలో మాజీ విష్ణువర్ధన్‌రెడ్డి నేతృత్వంలో గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మ తిరునాళ్ల మంగళవారం వైభవంగా జరిగింది. దాదాపు 30 ఏళ్ల తరువాత అల్లూరు వాసుల ఆధ్వర్యంలో తిరునాళ్ల రెండేళ్లుగా నిర్వహి స్తున్నారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజలు జరిపించారు. పోలేరమ్మకు బంగారు చీర, కిరీటం అలంకరించారు. విష్ణు, శివప్రియ దంపతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం చల్ది కుండలతో దాదాపు 50 మందికిపైగా మహిళలు తలపై పెట్టుకొని సంప్రదాయబద్ధంగా తరలివచ్చి పోతురాజుకు నివేదించారు. అనంతరం ఈ ప్రసాదాన్ని గ్రామస్థులకు పంపిణీ చేశారు. సాయంత్రం అమ్మవారికి రత్నాల అలంకారం, బంగారు కిరీటం, బంగారు చీరలతో అమ్మవారు కొలువుదీర్చారు. ఆలయం ఎందురుగా పొంగళ్లు పొంగించారు. ఈ కార్యక్రమానికి కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు.



పోతురాజుకు చల్ది నివేదిస్తున్న మహిళలు

తాత్కాలిక దుకాణాలు

ఆలయం నుంచి ఆర్టీసీ బస్టాండు కూడలి వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక దుకా ణాలలో వివిధ రకాల వస్తువులు విక్రయించారు. విద్యుత్ దీపాలంకరణ, దేవుళ్ల విద్యుత్ కటౌట్లు ప్రజలను ఆకర్షించాయి.

అమ్మవార్ల గ్రామోత్సవం

అక్కాచెల్లెళ్లయిన గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మలను ప్రత్యేక పూలతో అలం కరించిన రథాలపై ఉంచి గ్రామోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటాలు, వేటపాలెం తప్పెట్లు, డీజే సౌండ్ సిస్టం, తీన్‌మార్, కీలు గుర్రాలు, చెక్కబొమ్మలు, కేరళా డ్రమ్స్. తంజావూరు డ్యాన్స్, సంప్రదాయ తప్పెట్లు, మంగళవాయిద్యాలు అలరిం చాయి.

అలరించిన సంగీత విభావరి

సినీ సంగీత దర్శకకుడు కోటి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం సంగీత విభావరి నిర్వహించారు. ప్రముఖ గాయకులు హేమచందర్, శ్రావణభార్గవి, నాదప్రియ, జబర్దస్ట్ ఫేమ్ శాంతికుమార్, ప్రత్యేక నృత్యాలు భక్తులను అలరించాయి.

అనాదిగా వస్తున్న ఆచారం : అమ్మవార్ల తిరునాళ్ల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అనాదిగా ఆచారంగా వస్తున్న ముగ్గురు అమ్మవార్ల తిరునాళ్ల, గ్రామోత్సవం రెండేళ్లుగా నిర్వహిస్తున్నారన్నారు. కులమతాలకు అతీతంగా అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడం విశేషమన్నారు.



పోలేరమ్మకు పొంగళ్లు పెడుతున్న గ్రామస్తులు

'సుప్రీం' ఆదేశాలు

తుంగలో తొక్కారు!

- రేపు ఆత్మీయ సమావేశం
- 27 నుంచి సమ్మె

నెల్లూరు (వేదాయపాళెం), జనవరి 2 : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను విద్యుత్‌శాఖ తుంగలో తొక్కిందని ఏపీ విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ పీ కృష్ణ విమర్శించారు. మంగళవారం నెల్లూరులోని సీఐటీయూ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లా డుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఏళ్ల తరబడి శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ కాంట్రాక్టు కార్మికులపై సవతి ప్రేమ చూపుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే తమ సమస్యలపై అనేక వినతి పత్రాలు ఇచ్చామని, నిరసన తెలిపామని చెప్పారు. అయినా, ఫలితం లేకపోవడంతో ఈనెల 27వ తేదీ నుంచి సమ్మె బాట పట్టనున్నామన్నారు. ఇందులో భాగంగా గురువారం నెల్లూరు పుర మందిరంలో ఆత్మీయ సమావేశం జరుగుతుందని, కాంట్రాక్టు కార్మికులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీ హారతి, జీఎస్ బాబు, పీ రామయ్య, చందు, సుమన్, హజరత్‌వలి, సునీల్, సుధాకర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



విలనిజానికే రాజు..
రాజనాల

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి), జనవరి 2 :

చలనచిత్ర రంగంలో సుమారు 30 ఏళ్లుగా ఏకచత్రాధిపత్యంగా వెలిగి, ఉన్నత శిఖరాలను అందుకుని విలనిజానికే నిర్వచనంగా నిలిచిన మహోన్నత నటుడు రాజనాల. తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో ఉన్నత నటుడిగా ఎదుగుతూ మన్ననలను అందుకుంటూ చివరిలో అథఃపాతాళానికి దిగజారిన జీవితం ఆయనది.

- స్వగ్రామం కావలి
- ఆర్ఐగా రెవెన్యూశాఖలో సేవలు
- ఎన్టీఆర్‌తో సాన్నిహిత్యం
- తొలి హాలీవుడ్ నటుడిగా కీర్తి
- ఇల్లే ఓ గ్రంథాలయం
- శ్రీశ్రీ, ఆరుద్రతో సాహిత్యబంధం
- జ్యోతిష్యం, అష్టసాముద్రికంలోనూ ప్రవేశం
- చివరి దశలో అష్టకష్టాలు
- నేడు జయంతి

● స్వస్థలం కావలి

కావలికి చెందిన రాజనాల అసలు పేరు రాజనాల కల్లయ్య ఉరఫ్ రాజనాల కాళేశ్వరరావు. కాని విలన్ పాత్రలకే రాజసం చేకూర్చి రాజనాలగానే అభిమానుల గుండెల్లో నిలిచాడు. చిన్నతనంలోనే చదువుపై శ్రద్ధ చూపుతూనే ఎంత చదివినా కూడా గుమస్తానే కదా అన్న ఉద్దేశంతో ఇంటర్మీడియట్ దశలోనే (1944లో) యూపీపీఎస్సీ పరీక్ష రాసి రెవెన్యూ శాఖలో 16 ఏళ్లకే గుమస్తా గిరిని చేపట్టారు. నాలుగేళ్ల ఉద్యోగం చేశాక నెల్లూరుకి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు.

● కలెక్టర్ ఆగ్రహానికి గురై..

అప్పటికే ఉద్యోగంపై అనాసక్తి పెరిగి లంచాలు తీసుకోలేక, అలాంటి ఉద్యోగం మీద ఇష్టం లేక స్నేహితుడు లక్ష్మీకుమార్‌రెడ్డితో నేషనల్ ఆర్ట్స్ థియేటర్ అనే నాటక సంస్థను ప్రారంభించారు. మొదటగా టౌన్‌హాలులో ఆచార్య ఆత్రేయ రచించిన 'ఎవరుదొంగ' నాటకాన్ని ప్రదర్శించారు. దానికి జిల్లా కలెక్టర్ కూడా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాని ఆ నాటికను చూసిన కలెక్టర్ రాజనాలపై ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రభుత్వ శాఖలోని అవినీతిని ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి వేదిక మీద బట్టబయలు చేశారనేదే ఆయన ఆగ్రహానికి కారణం. ఆ తరువాత ప్రగతి అనే నాటకాన్ని కూడా ఆయన ప్రదర్శించ గా, అప్పటి ముత్తుకూరు ఆర్ఐని విచా రణకు ఆదేశించగా, ఇది పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెట్టేదని, అంతే కాకుండా ఉద్యోగం కన్నా నాటకాలలోనే రాజనాల ఎక్కువ సంపాదిస్తున్నారనే నివేదిక ఇవ్వడంతో ఆయనను కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఆ తరువాత ఉద్యోగం వచ్చినప్పటికీ అంత ఇష్టంగా చేసేవారు కాదు.

● మద్రాసుకు పిలుపు

ఆ దశలోనే రాజనాల మిత్రుడు లక్ష్మీకుమార్ రెడ్డి వద్ద నుంచి 1951లో మద్రాసుకు పిలుపు వచ్చింది. అప్పటికే లక్ష్మీకుమార్‌రెడ్డి ప్రముఖ మూకీ నిర్మాత హెచ్‌ఎం రెడ్డి వద్ద పని చేస్తూ ఉన్నారు. వారు తీసే ప్రతిజ్ఞ సినిమాకు విలన్ పాత్రధారి ఎవరూ దొరక్కపోవడంతో రాజనాలను చూద్దామనే ఉద్దేశంతో ఆయనను మద్రాసుకు పిలిపించారు. దానికి 1952లో ఎంపికయ్యారు. 1952 జనవరిలోనే నెలకు రూ. 200 జీతం కింద కాంట్రాక్టు కూడా హెచ్‌ఎం రెడ్డితో ఒప్పందం కుదుర్చుకున్నారు. కాని తాను హీరో వేషం వేస్తానని విలన్‌పాత్ర అవసరం లేదని రాజనాల మొండికేశాడు. దీంతో చిట్ట చివరకి అప్పటికే ఒక కొత్త వ్యక్తి కాంతారావుని హీరోగా తీసుకున్నామని విలన్‌గా నువ్వే నటించాలని ఒప్పించారు. అందులో సావిత్రి కథానాయక. 1953లో విడుదలైన సినిమా విజయవంతం కావడమే కాకుండా, అందరికీ మంచి పేరు తీసుకువచ్చింది. అదే సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా రాజనాల పని చేయటమే కాకుండా టైటిల్స్‌లో తన పేరే ముందు వేసుకునేటట్టు హెచ్‌ఎంరెడ్డిని ఒప్పించారు. అలా ప్రవేశించిన రాజనాల 12 సంవత్సరాలలో 150 సినిమాలలో నటించారు.

● ఎన్టీఆర్‌తో సాన్నిహిత్యం

ఎన్టీఆర్‌తో వద్దంటే డబ్బు...సినిమాలో నటించారు. ఆ సినిమాలో పాతికేళ్ల వయసులోనే ముసలి జమీందారుగా అంటే ఎన్టీఆర్‌కు మామగా నటించారు. అప్పటి నుంచి ఎన్టీఆర్‌తో అత్యంత సన్నిహితంగా మంచి మిత్రుడిగా మెదిలారు. ఎన్టీరామారావు స్వయంగా రాజనాల ఇంటికి వచ్చి కలిసి పోయేవారు. రామాంజనేయ యుద్ధంలో ఆంజనేయుడు పాత్రకు రాజనాలను తీసుకుంటే చాలా మంది వ్యతిరేకించారు. అయినా కూడా రాజనాల చేత ఆ వేషం వేయించి ఆ సినిమాను విజయవంతం చేయించగలిగారు. అలా 25 ఏళ్లు విలన్‌గా, హాస్యనటుడిగా చిత్ర పరిశ్రమలో వెలుగొందారు. 1966లో మాయా ది మెగ్నిఫిమెంట్ అనే హాలివుడ్ సినిమాలో నటించి తొలి హాలివుడ్ నటుడిగా ఒక రికార్డు సృష్టించారు.

● నాటకాలకు జీవం

1966లో కాంతారావుతో కలిసి రేఖా ఆర్ట్స్ పిక్చర్స్ అనే నాటక సంస్థను నెలకొల్పి అనేక నాటకాలకు కూడా జీవం పోశారు. అలా సాంఘికం, జానపదం సినిమాలతోపాటు నిండైన విగ్రహం, వాచికం, స్వరం, నటనా కౌశల్యంతో కనుబొమ్మల కదలికలతో ఒక విచిత్రమైన నవ్వుతో నట జీవితానికే సరికొత్త ఒరవడి దిద్దారు. రాజనాల ప్రభ 1924 నుంచి 1998 వరకు కొనసాగింది.

● మసకేసిన ప్రతిభ

కాని అశేషమైన ప్రజానీకం, అభిమానం పొందినా వైకుంఠపాలిలో నిచ్చెన్నలు ఎక్కినా ఆయన ప్రణాళికలు లేక స్నేహితులు, అలవాట్లు, సినిమా నిర్మాణం చేపట్టడం, కొన్ని స్వయంకృతపరాధాల వల్ల ఆయన ఒక్కొక్క మెట్టు దిగజారుతూ వచ్చారు. సినిమా రంగంలో ఉన్నప్పుడే ఆయనకు జాతకం, అష్టసాముద్రికం రంగాల్లో విశేష ప్రతిభను పొందారు.

● ఇల్లే ఓ గ్రంథాలయం

రాజనాల ఇంట్లో అద్భుతమైన గ్రంథాలయం ఉండేది. దీంతో ఆయనకు ఇంగ్లీషు, తెలుగుతోపాటు అనేక భాషల సాహిత్యంతో పరిచయం ఉండేది. అప్పట్లోనే వారి ఇంట్లో రూ. లక్షల విలువ చేసే పుస్తకాలు ఉండేవి. శ్రీశ్రీ, ఆరుద్రలాంటి వారు రాజనాల ఇంటికి వచ్చి పుస్తకాలు చదవటమే కాకుండా సాహిత్యం మీద రాజనాలతో చర్చలు జరిపేవారు. ఆ సమయంలోనే రాజనాల ఒక మాట అంటూ ఉండేవారు. తాను విశ్రాంతి పొందే సమయంలో తన సొంత ఊరు కావలికి వెళ్లి తన పొలంలోని కుటీరంలో నివసించాలనే తన కోరిక అని, తన బిడ్డలను ఉన్నతంగా చదువులు చదివించాలన్నదే తన ఆశయమని అప్పట్లో చెప్పేవారు.

● భార్య వియోగంతో మారిన రాత

ఈ క్రమంలో 1979లో ఆయన భార్య చనిపోవడంతో విధి వెక్కిరించింది. అప్పటి నుంచి ఆయన వైభవం తగ్గుతూ వచ్చింది. అప్పట్లో కూడా భీమాంజనేయ అనే సినిమాను నిర్మించాలని అదే తన కోరిక అని స్క్రిప్ట్ కూడా సిద్ధంగా చేశారు. ఆంజనేయ పాత్రను నేనే వేస్తూ భీముడిగా ఒకరిని ఎంపిక చేయాలని భక్తి, సంగీతం ప్రాధాన్యంతో ఈ సినిమాను నిర్మిస్తానని చెప్పారు. ఆయన కోరిక తీరనేలేదు. 1984లో కులవర్ధన్ అనే కుమారుడు మూర్ఛవ్యాధితో మృతి చెందగా, మరో కుమారుడు కాళీచరణ్ బొంబాయి వెళ్లి అదృశ్యమయ్యాడు. దీంతో అతడి పరిస్థితి మారిపోయింది. 1991లో మద్రాసులో ఉన్నవన్నీ అమ్మేసి మిత్రులు, అభిమానుల సహాయంతో హైదరాబాద్ అమీర్‌పేటలో రూబీ అపార్టుమెంట్‌లో ఒక చిన్న గదిని కొనుగోలు చేసి తన రెండో భార్యతో అక్కడ కాపురం పెట్టారు. 1995లో తెలుగు వీరలేవరా.. అనే సినిమాలో నటించారు. ఆ తరువాత ఎన్టీరామారావు కూడా దానవీరశూరకర్ణలో అవకాశం ఇచ్చారు. 1995లో హీరో కృష్ణతో కలిసి అరకులో సినిమా షూటింగ్‌కి వెళ్లగా కాలికి దెబ్బ తగిలింది. ఆ దెబ్బతో కాలివేళ్లను తీయటమే కాకుండా మందులకు కూడా డబ్బులు లేకపోవడంతో కుడికాలు పూర్తిగా ఇన్‌ఫెక్షన్‌తో 1995 డిసెంబరులో ఒక కాలు తీసి వేశారు. దీంతో రాజనాల ఆశలు అడియాసలై నిరాశ్రయుడై హైదరాబాద్‌లో వంటిగదికి అంకితమయ్యాడు. కాని మిత్రుల సహకారం లేకపోయినా అభిమానుల సాయంతో చివరి రోజుల్లో జ్యోతిష్యం, అష్టసాముద్రికం చెప్పుకుని జీవనం సాగించారు.

● అద్భుత గాయకుడు..

రాజనాల అద్భుతమైన గాయకుడని చాలా మందికి తెలియదు. సైగల్, ఎంఎస్ రామారావు లాగా విలక్షమైన స్వరంతో అద్భుతంగా పాటలు పాడేవారు. 1928 జనవరి 3న జన్మించిన రాజనాల 1998 మే 21న హైదరాబాద్‌లో మృతి చెందాడు. సినీవిలాకాశం నుంచి నేల రాలిన తారగా రాజనాల మిగిలిపోయారు. రాజనాల అంటే ఆయన తెలిసిన మిత్రులు ఒక తత్వవేత్తగా గుర్తిస్తారు.

చీకటి నుంచి చీకటిలోకి వదిలే బాణమే మనిషి జీవితమని రాజనాల అంటుండేవారు. ఆ సినీమాయ వెలుగులో చీకటి బాణమై మిగిలిపోయిన రాజనాల జీవితం ఎందరికో ఆదర్శనీయం.

పక్షుల పండుగకు సినీ నటి హన్సిక

- జాయింట్ కలెక్టర్



సమీక్షలో మాట్లాడుతున్న జేసీ ఇంతియాజ్

నెల్లూరు(కలెక్టరేట్), జనవరి 2 : పక్షుల పండుగకు సినీనటి హన్సిక వస్తున్నారని జాయింట్ కలెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ తెలిపారు. కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో మంగళవారం ప్రముఖ హోటళ్ల ప్రతినిధులు, జ్యుయలరీ షాపుల యజమానులతో ఆయన సమీక్షించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు టీవీ తారలు కూడా వస్తారన్నారు. ఈనెల 7,8,9 తేదీలలో పండుగను నాలుగు ప్రదేశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యవేదిక సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకులకు ఆహార పదార్థాలు అందించేందుకు వీలుగా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ పండుగకు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. బుధవారం ఉదయం నెల్లూరులో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.282 కోట్లతో పారిశ్రామికవాడ

- వేల మందికి ఉపాధి
- జేసీ ఇంతియాజ్

నెల్లూరు(కలెక్టరేట్), జనవరి2 : జిల్లాలోని కొత్తపట్నంలో రూ.282 కోట్ల వ్యయంతో 537 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామికవాడ (మెగా లెదర్ క్లస్టర్)ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ తెలిపారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో మంగళవారం కేపీసీఎల్, ఏపీఐఐసీ అధికారులతో సమీక్షించారు. ఈ పారిశ్రామిక వాడలో పర్యావరణానికి హాని కలిగించని , ప్రకృతికి క్షేమకరమైన కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాదరక్షలు, సంచులు, మనీ పర్సులు, సూట్‌కేసులు, దుస్తులు తదితర ఉత్పత్తి కేంద్రాలు ఉంటాయని, వీటి ద్వారా వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణతో పాటు స్టైఫండ్ ఇచ్చి ఈ పార్కులోని పరిశ్రమలలో ఉపాధి కల్పించటం జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో కేపీసీఎల్ జీఎం సంజీవరావు, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాసం, రాపత్తు ఉత్సవాలు

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 2 : నెల్లూరులోని వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాసం, రాపత్తు ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం శ్రీమన్నారాయణుడు ఉభయ దేవేరులతో ఉత్తర ద్వారం నుంచి దర్శనం ఇచ్చాడు. ఉదయం తిరుప్పావై సేవలు, ప్రబంధ ఘోష్టి, సాయంత్రం నయనానందకరంగా ఊంజల్ సేవ, ప్రాకారోత్సవం జరిగాయి. తల్పగిరి రంగనాథస్వామి ఆలయం, మూలాపేట వేణుగోపాలస్వామి ఆలయం, అయ్యప్పగుడి మహా విష్ణు గురువాయప్పన్, ఉస్మాన్‌సాహెబ్‌పేట కోదండరామస్వామి ఆలయం, నవాబుపేట ఉయడవర్ల దేవస్థానంలో ఈ ఉత్సవాలు జరిగాయి.



తల్పగిరి రంగనాథస్వామికి ఊంజల్ సేవ

రంగనాథస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీల లెక్కింపు మంగళవారం జరిగింది. భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా, రూ. 4,34,575 వచ్చింది. గతేడాది వైకుంఠ ఏకాదశికి హుండీల ద్వారా రూ. 2,67,161 వచ్చింది. అలాగే గత సంవత్సరం టికెట్ల విక్రయం ద్వారా రూ. 7,10,500 ఆదాయం రాగా, ఈ దఫా రూ. 10,36,132 వచ్చింది. హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ చైతన్య, ఆలయ చైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, ఈవో కే జనార్దన్‌రెడ్డి, ధర్మకర్తలు రంగాచారి, జగన్మోహన్‌రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైభవంగా శివ ముక్కోటి

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 2 : మూలస్థానేశ్వరాలయంలో మంగళవారం శివ ముక్కోటి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివకామ సుందరి సమేత నటరాజ స్వామికి ఉదయం 4గంటలకు విశేష అభిషేకాలు జరిగాయి. అనంతరం పేట ఉత్సవం కనుల పండువగా జరిగింది. ఉభయదాతలుగా నాతా వెంకటసుబ్బారావు కుటుంబం వ్యవహరించింది.

నటరాజ స్వామికి పాలాభిషేకం


పంపు నుంచి పొలంలోకి పారుతున్న నీరు


గడ్డ సంపంగి


వరి పైరు...

బోర్లే ఆధారం!

» కరువులోనూ పంటలు కళకళ

కరువు తీవ్రతతో అల్లాడుతున్న రైతులు వందల అడుగుల లోతు బోర్లు వేసి అరకొర నీటితో బోర్ల కింద ఆరుతడి, మాగాణి పంటలు సాగు చేసి పండిస్తున్నారు. ఐదేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ బావులు పూర్తిగా ఎండిపోయి కనుమరుగవుతున్నాయి. తాతల కాలంనాటి కపిల బావులు కాలక్రమేణా పాడుపడ్డాయి. 400 అడుగుల లోతులో వ్యవసాయబోర్లు వేసినా నీరు లభ్యం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయగిరి మండలం జీ.చెరువుపల్లి, బండగానిపల్లి, లింగంనేనిపల్లి, కృష్ణారెడ్డిపల్లి, కొత్తపల్లి, దేకూరుపల్లి, మిట్టపల్లి, గడ్డంవారిపల్లి, సర్వరాబాదు తదితర ప్రాంతాల్లో బోర్లలో వచ్చే కొద్దిపాటి నీటితో వరి, పసుపు, గడ్డసంపంగి, వేరుశనగ పంటలు సాగు చేయడం ప్రాధాన్యత సంతరించుకొంది. కరువు పరిస్థితుల్లోనూ బోర్ల కింద పంటలు కళకళలాడుతున్నాయి.

- ఉదయగిరి

అడ్డగింపులు.. నిరసనలు

నెల్లూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : జిల్లాలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా మొదలైంది. సర్వేపల్లిలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య ప్రజాప్రతినిధులంతా హాజరయ్యారు. కొన్నిచోట్ల జన్మభూమి గ్రామసభలను ప్రజలు బహిష్కరించి నిరసనలు తెలియజేశారు. నాయకులు ఉన్న గ్రామ సభలు విజయవంతమవగా, అధికారులు నిర్వహించిన సభలు మొక్కుబడిగా జరిగాయి. రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేసి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకు


పొదలకూరు : దుగ్గుంటలో లబ్ధిదారులకు సీజేఎఫ్ఎస్ పట్టాలు అందజేస్తున్న మంత్రి సోమిరెడ్డి

» అక్కడక్కడా బహిష్కరణల పర్వం

» తొలిరోజు 'జన్మభూమి' ఇలా...

» సర్వేపల్లిలో పాల్గొన్న మంత్రి సోమిరెడ్డి

» నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

న్నారు. జిల్లావ్యాప్తంగా జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం వివరాలు..

● సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసా వెంకటరత్నయ్య, సూళ్లూరుపేట, నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు తదితర మండలాల్లో జరిగిన గ్రామసభల్లో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి రేషన్ కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజలకు అందించిన రేషన్ కార్డులలో పూర్తి వివరాలు లేకపోవడం చర్చనీయాంశ


అనంతసాగరం : వరికుంటపాడులో ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించడంతో ఖాళీ అయిన కుర్చీలు

మైంది. డీవీసత్రం మండలం మీజూరు గ్రామం సమీపంలో పులికాట్ సరస్సులో చెక్‌డ్యాం పనులు పూర్తి చేయాలని ఆ గ్రామస్థులు జన్మభూమిని అడ్డుకున్నారు. ఐక్యటీసీ విజేత సర్దుబాటు చేసి గ్రామసభ నిర్వహించారు. మిగిలిన అన్ని మండలాల్లో ప్రశాంతంగా జన్మభూమి కార్యక్రమం జరిగింది.

● గూడూరు పట్టణంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పొణకా దేవసేన పాల్గొన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, బాలాయపల్లి మండలం పిగిలాం, కామకూరు గ్రామాల్లో పర్యటించి పింఛన్లు పంపిణీ చేశారు. కలువాయి మండలం నూతనపల్లి, తెలుగురాయపురం గ్రామాల్లో జరిగిన జన్మభూమికి పట్టుమని పది మంది కూడా హాజరు కాలేదు. అధికారులు ఎంత మంది వచ్చారో ప్రజలు కూడా అదే సంఖ్యలో కనిపించడం అక్కడ కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి.

● సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి సోమిరెడ్డి పాల్గొన్నారు. ఉదయం సర్వేపల్లిలో, మధ్యాహ్నం పొదకూరు మండలం దుగ్గుంట గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో మంత్రి పాల్గొని పలు కార్యక్రమాలను ప్రారంభించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు సాగిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రేవు ముత్యాలరాజు పాల్గొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలం పెళ్లూరులో జరిగిన గ్రామసభకు ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డి, ప్రొటోకాల్ ఇన్‌చార్జి ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతసాగరం మండలం వరికుంటపాడులో రెవెన్యూ అధికారులు గ్రామసభలకు హాజరు కాలేదని ఆ గ్రామస్థులు సభను బహిష్కరించారు.

● ఉదయగిరి నియోజకవర్గంలోని కలిగిరిలో ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పాల్గొనగా, మిగిలిన మండల కేంద్రాల్లో స్థానిక నేతలు, అధికారులే పాల్గొన్నారు. కావలి మండలం తాళ్లపాలెం గ్రామంలో జరిగిన గ్రామసభకు ప్రొటోకాల్ నేత బీద మస్తాన్‌రావు, జేసీ - 2 వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. కావలి పట్టణంలో పంచాయతీ స్థలం వివాదంపై కొద్ది సేపు టీడీపీ నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అల్లూరు మండలం బీరంగుంట గ్రామంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొన్నారు. కోవూరు నియోజకవర్గం విడవలూరులో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

● నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల్లో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి పాల్గొన్న 41వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ నాగరాజు పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వకపోవడంపై సభను బహిష్కరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కాకుపల్లి, మాదరాజుగూడూరులో జరిగిన గ్రామ సభల్లో ప్రొటోకాల్ ఇన్‌చార్జి బీద రవిచంద్ర, మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


కావలిలో గొడవను సర్దుబాటు చేస్తున్న పోలీసు సిబ్బంది

అరె.. రేషన్‌కార్డులో ఫొటో ఏదీ!?



రేషన్‌కార్డులో తప్పనిసరిగా ఆ కుటుంబం ఫొటో ఉండాలి.. అయితే సూళ్లూరుపేట జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఫొటోలేని రేషన్‌కార్డులను అధికారులు పంపిణీ చేశారు. వీటిని అందుకున్న ప్రజలు ఫొటోలు లేకుంటే ఇవి పనికొస్తాయా... మాకు రేషన్ ఇస్తారా.. అంటూ బిక్కముఖాలు పెట్టారు. అధికారులు ఫొటో అతికించుకోవచ్చని తేలిగ్గా ఈ విషయాన్ని కొట్టి పారేశారు.

- సూళ్లూరుపేట

ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి

» మెగా వైద్యశిబిరంలో విజయేశ్వరీ దేవి



మెగా వైద్యశిబిరంలో మాట్లాడుతున్న విజయేశ్వరీ దేవి

రాపూరు, జనవరి 2 : ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని కోన విశ్వశాంతి ఆశ్రమం నిర్వాహకురాలు విజయేశ్వరీ దేవి కోరారు. పులిగిలపాడు గ్రామంలోని కరుణామయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో మూడు రోజులపాటు జరిగే మెగా వైద్యశిబిరాన్ని మంగళవారం ప్రారంభించి ఆమె మాట్లాడారు. రైతులు అధికమోతాదులో రసాయనిక ఎరువులు పంటలకు వాడుతున్నారని దీంతో అంతుబట్టని రోగాలు వస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఆసుపత్రిని ఏర్పాటుచేసి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుచేసి మంచినీటిని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతిలో సహజసిద్ధంగా దొరికే ఎరువులను తయారుచేసేందుకు నిపుణులైన శాస్త్రవేత్తల సలహాలు తీసుకుని కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రణాళిక విజయవంతం అయితే ఈ ప్రాంత వాసులకు అతి తక్కువ ధరకే ప్రకృతి మందులు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు.

అనూహ్య స్పందన

మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. రాపూరు మండల వాసులే కాక చుట్టుప్రక్కల మండలాల నుంచి పెద్ద ఎత్తున రోగులు తరలివచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. యూఎస్‌లో పనిచేసే వైద్యులు మాణిక్యం, అనీల్, నారాయణ వైద్యబృందం ప్రవీణ్, చందన, అనూహ్య, గంగాధర్, ప్రసన్న, కృష్ణకుమార్, జోషిత్, మానస రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.



సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ఆవరణలో పక్షుల పండుగ కోసం ముస్తాబు చేస్తున్న వేదిక, యంత్రంతో చదునుచేస్తున్న కళాశాల మైదానం

పక్షుల పండుగకు చకచకా పనులు

సూళ్లూరుపేట, జనవరి 2: ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు జరిగే పక్షుల పండుగకు సూళ్లూరుపేట ముస్తాబవుతోంది. పండుగ జరిగే జూనియర్ కళాశాల ఆవరణలో చకచకా పనులు జరుగుతున్నాయి. ఆవరణలో ఉన్న శాశ్వత వేదికకు ఓ పక్క రంగులు వేస్తుంటే.. మరో పక్క మైదానంలో గ్రావెల్ తోలి చదును చేస్తున్నారు. మరో వైపు కళాశాల ఆవరణలో శిథిలమై ఉన్న ప్రహరీని పునఃనిర్మిస్తున్నారు. పండుగ సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే సరఫరా పునరుద్ధరించేందుకు ప్రత్యేకంగా భారీ జనరేటర్లను లారీల్లో తీసుకువచ్చారు. పట్టణంలోని పలు గోడలపై పక్షుల బొమ్మలు, చిత్రకారులతో చిత్రింపజేస్తూ ఆహ్వానిస్తున్నారు. సూళ్లూరుపేట పట్టణానికి పండుగ కళ కలిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.

So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

సర్వేపల్లి



పతకాలతో క్రీడా విజేతల ర్యాలీ

మనుబోలు, జనవరి 2: ఇటీవల వెంకటాచలం మండలం కనుపూరులో నిర్వహించిన గ్రిగ్ పోటీలలో మనుబోలు బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు 29 పతకాలు కైవసం చేసుకున్నారు. మంగళవారం గ్రామంలో క్రీడాకారులు సాధించిన పతకాలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

సంక్షిప్తం

గర్భిణులకు సామూహిక సీమంతం



గర్భిణులకు సారె ఇస్తున్న అధికారులు

ముత్తుకూరు, జనవరి 2: మండలంలోని మల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశుసంవర్ధక శాఖ జేడీ భరత్‌రమేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు మహిళలకు సారె అందజేశారు. వారు మాట్లాడుతూ ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు తదితర పోషక విలువలు కల్గిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు.. ప్రభుత్వం మాత శిశు సంరక్షణ పథకం కింద కల్పిస్తున్న వసతులను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ముత్తుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శశికళ సూచించారు. అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకురాలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజలకు చేర్చేందుకే జన్మభూమి

ముత్తుకూరు, జనవరి 2 : అభివృద్ధి ప్రజలకు అందేలా చూడడం, వారి సమస్యల సత్వర పరిష్కానికి జన్మభూమి-మీ ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు భరత్‌రమేష్ పేర్కొన్నారు. ముత్తుకూరు మండలం మల్లూరులో మంగళవారం జరిగిన జన్మభూమిలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ పథకాల్లో ప్రయోజనం పొందని అర్హులైన లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వైద్యాధికారి శశికళ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల ఏఈలు పాల్గొన్నారు. మండలంలోని డమ్మాయిపాళెంలో తహసీల్దారు చెన్నయ్య ఆధ్యక్షతన జన్మభూమి-మీఊరు నిర్వహించారు. అధికారులు, ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. పథకాలు అందని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ శాఖ సంచాలకులు సోమయ్య, అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న భరత్‌రమేష్

సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత

» పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు » మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వెంకటాచలం, జనవరి 2 : పథకాల అమలులో టీడీపీ ప్రభుత్వం పారదర్శకత పాటిస్తోందని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లిలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇవ్వని హామీలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రతీ కుటుంబానికి బతుకు ధీమా కల్పించడానికి చంద్రన్న బీమా పథకం అమలు చేస్తోందన్నారు. అన్ని మతాల పండుగలకు ఉచిత కానుకలు అందిస్తూ పేదల కుటుంబాల్లో ఆనందం నిపుతున్నామన్నారు. రాష్ట్రంలో మరుగుదొడ్ల నిర్మాణంలో .జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. వ్యవసాయానికి సాంకేతికత జోడించడంలోనూ టీడీపీ ప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉందన్నారు. రైతులు నీటి పొదుపు అలవాటు చేసుకోవాలన్నారు. అధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్ల తోటలపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సర్వేపల్లి గ్రామానికి మంజూరైన ఎన్టీఆర్ గృహాలకు, రెండు రక్షిత మంచినీటి పథకాలకు శంకుస్థాపన చేశారు. పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి మంజూరు పత్రాలు అందచేశారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన 'అన్నప్రాసన' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి సోమిరెడ్డి, కలెక్టర్ గిరిజన బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముత్యాలరాజు, డ్వామా పీడీ, నెల్లూరు ఆర్డీవో హరిత, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఇన్‌చార్జి పీడీ ప్రశాంతి, మండల ప్రత్యేకాధికారి కమలకుమారి, ఎంపీడీవో మధుసూధన్‌రావు, తహసీల్దారు సోమ్లానాయక్, ఐసీడీఎస్ సీడీపీవో ఉదయలక్ష్మి, టీడీపీ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంకాల నాగేంద్ర ప్రసాద్, చాట్ల వెంకటసుబ్బయ్య, అరుణ, స్రవంతి, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఒంటరి బాలికను అక్కున చేర్చుకున్న గ్రామస్థులు



ఒంటరైన దుర్గ

మనుబోలు, జనవరి 2: ఒంటిరిగా గ్రామంలో తిరుగుతున్న ఎనిమిదేళ్ళ బాలికను కొండూరు సత్రం గ్రామస్థులు సోమవారం రాత్రి చేరదీశారు. బాలికకు అన్నంపెట్టి వివరాలు ఆరా తీశారు. తన పేరు దుర్గని, తండ్రి ఏడుకొండలు,. తల్లి దుర్గ అని చెప్పింది. వాళ్లది బాపట్లని, కాసేపు నెల్లూరు అని చెప్పింది. తనను కాగితాలపూరు క్రాస్ రోడ్డు వద్ద తండ్రి వదిలేసి వెళ్లాడని , రోడ్డుపై నడుచుకుంటూ వచ్చానని చెప్పింది. ఈ విషయాన్ని పోలీసులకు తెలపగా పాపను నెల్లూరులోని హోమ్‌కు ఐసీడీఎస్ తరపున తరలించాలని సూచించారు. కొండూరు సత్రం అంగన్‌వాడీ కార్యకర్త విజయ చిన్నారి దుర్గను నెల్లూరులోని హోమ్‌కు తరలించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి : తహసీల్దార్

మనుబోలు, జనవరి 2: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బీ. లీలారాణి అన్నారు. మండలంలోని వెంకన్నపాళెం, లక్ష్మీనరసింహపురం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలను అధికారులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో వాటి ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. సమస్యలు పరిష్కరించాలని లక్ష్మీనరసింహపురంలో ఏడుగురు, వెంకన్నపాళెంలో 24మంది దరఖాస్తు చేసుకున్నారు. వెంకన్నపాళెంలో లబ్ధిదారులకు మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ చిట్టమూరు వెంకటశేషారెడ్డి పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్బిణులకు సామూహిక సీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనువాసులురెడ్డి, టీడీపీ నాయకులు జగన్‌మోహన్ రెడ్డి, హనుమంతనాయుడు, చెదలవాడ కృష్ణమనాయుడు, చీపిరి కవిత, బాలనాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వెంకన్నపాళెంలో చంద్రన్న కానుకల పంపిణీ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కలెక్టర్

వెంకటాచలం, జనవరి 2 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని కలెక్టర్ ముత్యాలరాజు పేర్కొన్నారు. సర్వేపల్లిలో మంగళవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. వాటిని లబ్దిదారులకు అందించడానికి అధికార యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. జిల్లాకు 34 వేల రేషన్ కార్డులు కావాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఇప్పటికే 14 వేలు మంజూరు చేశారన్నారు. అందరికీ ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గతంలో ఇళ్లు మంజూరై బిల్లులు రాని వారికి కూడా తక్షణం మిగిలిన బిల్లులతో పాటు అదనంగా మరో రూ25 వేలు అందిస్తామన్నారు. క్షేత్ర స్థాయి ఉద్యోగులు ప్రజా సమస్యలపై దృష్టి పెడితే వారు జిల్లా అధికారులు చుట్టూ తిరగాల్సిన పని ఉండదన్నారు. 11న మండల కేంద్రాల్లో బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ కార్పొరేషన్ల వారు మంజూరు చేసిన రుణాలు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 38 వేల మంది దివ్యాంగులకు ధ్రువీకరణలు ఇచ్చి పింఛన్లు తీసుకునే అవకాశం కల్పించామన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ముత్యాలరాలు

జిల్లాలో 6 లక్షల ఎకరాల్లో వరి సాగు : సోమిరెడ్డి

పొదలకూరు, జనవరి 2: జిల్లాలో 6 లక్షల ఎకరాల్లో వరి సాగులో ఉందని, అధికారులు సాగునీటి మేనేజ్‌మెంట్‌పై దృష్టిసారించాలని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దుగ్గుంట పంచాయతీలో మంగళవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఐఏబీ తీర్మానం మేరకు జిల్లాలో సోమశిల జలాశయం కింద 5 లక్షల ఎకరాలకు, కండలేరు రిజర్వాయర్ కింద లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తారన్నారు. రైతులు సమన్వయంతో నీరు వృథా చేయకుండా పొలాలకు పారించుకొని పంటలు కాపాడుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రైతాంగానికి 19 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా ఆయన అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందజేశారు. 42 మందికి సీజేఎఫ్‌ఎస్ పట్టాలు, అర్హులకు రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, రుణ విముక్తిపత్రాలు, వడ్డీలేని రుణాలు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, గర్భవతులకు సామూహిక సీమంతాలు, బాలమృతం పంపిణీ చేశారు. తొలుత చిన్నారుల ఆటల పోటీలు మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో హరిత, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రశాంతి, టీడీపీ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, మోపూరు శ్రీనివాసులురెడ్డి, అనంతనేని మనోహర్‌నాయుడు, బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు, డీ రఘురామిరెడ్డి, అక్కెం బుజ్జిరెడ్డి, వెంపులూరు పుల్లయ్యగౌడ్, వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.



ఆటల పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి సోమిరెడ్డి

గృహ నిర్మాణ పథకానికి శంకుస్థాపన

పొదలకూరు, జనవరి 2: పొదలకూరు మండలం దుగ్గుంట పంచాయతీ పరిధిలోని కొనగలూరులో 90 లక్షల వ్యవంతో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి మంగళవారం మంత్రి సోమిరెడ్డి శంకుస్థాన చేశారు. పలుఅభివృద్ధి పనును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్ళు మంజూరు చేయాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో దుగ్గుంట పంచాయతీలో 60 పక్కా ఇళ్ళు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, మోపూరు శ్రీనివాసులురెడ్డి, బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, బాబునాయుడు, రవీంద్ర, సత్యనారాయణ, దర్శి విజయబాబు, రావుల బాస్కర్ గౌడ్, షేక్ జమీర్‌బాషా, భాస్కర్‌నాయుడు, గంటా మల్లికార్జున్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి సోమిరెడ్డి

వెంకటగిరి



వెంకటగిరి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పెంచలయ్య

వెంకటగిరి, జనవరి 2: కల్యాణ దుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న పెంచలయ్యను బదిలీపై వెంకటగిరి ఆర్టీసీ డిపో మేనేజరుగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. వెంకటగిరి డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డిని ఆళ్లగడ్డ డిపో మేనేజరుగా బదిలీ అయ్యారు.

సంక్షిప్తం

నూకనపల్లి, తెలుగురాయపురంలో
జన్మభూమి

కలువాయి, జనవరి 2: : మండలంలోని నూకనపల్లి, తెలుగురాయపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు సభలో తెలియజేశారు. పింఛన్లు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలను చదివి వినిపించారు. నూకనపల్లి గ్రామసభలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారి జాబితాను సభలో తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రవీంద్రనాథ్, ఎంపీడీవో సుగుణమ్మ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే
జన్మభూమి- మా ఊరు

వెంకటగిరి(టౌన్), జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని బీసీఎల్ జిల్లా కార్యదర్శి తోట రామచంద్రయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలపాడు, పాపామాంబపురంలో జన్మభూమి మా ఊరును కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో నాగమణి, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఎంపీపీ మునెమ్మ, జడ్పీటీసీ దట్టం గురునాథం, మండల ఉపాధ్యక్షుడు మగ్గం వెంకటాచలం, అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

వెంకటగిరి(టౌన్), జనవరి 2: రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న కానుకలు అందిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద అన్నారు. మంగళవారం తోలిమిట్టలోని రేషన్ షాపులో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ మీనమ్మ, సురేష్ పాల్గొన్నారు.

అందరికీ పనులు కల్పిస్తాం

రాపూరు, జనవరి 2: కరువు కాలంలో కూలీలందరికీ పనులు కల్పించడమే లక్ష్యమని మేజర్ పంచాయతీ సర్పంచు తుమ్మలపల్లి శ్రీదేవి అన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో ఉపాధిహామీ పథకం ద్వారా అందించిన కొత్త జాబ్‌కార్డులను కూలీలకు అందించారు. ఎన్ఆర్‌జీఎస్ అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకుడు తుమ్మలపల్లి మధు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గేదెను ఢీకొని నుజ్జయిన కారు

రాపూరు, జనవరి 2: మండలంలోని పెంచలకోన జాతీయరహదారిలో సోమవారం రాత్రి రోడ్డుపై ఉన్న గేదెను కారు ఢీకొంది. దీంతో కారు ముందుభాగం నుజ్జు నుజ్జయింది. నెల్లూరుకు చెందిన భక్తులు కోనకు వెళ్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగింది.

ప్రజాసమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

» ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

బాలాయపల్లి, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిగిలాం, కామకూరు గ్రామాల్లో ఐదోవిడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కామకూరు జన్మభూమికి విచ్చేసిన ఎమ్మెల్యేను గ్రామస్తులు గజమాలతో సత్కరించి తప్పెట్లు తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అనంతరం సంక్షేమ పథకాలపై వివరించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి పసుపు కుంకుమ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ప్రత్యేక అధికారి రమేష్‌బాబు, వ్యవసాయశాఖ ఏడీ ఉషా రాణి, రాయి మస్తానాయుడు, ప్రభాకర్‌నాయుడు, గురు వేంద్ర, రామచంద్రయ్యనాయుడు, కూను శ్రీహరి, రాజ గోపాల్ నాయుడు, ఈశ్వరయ్య, రమేష్‌నాయుడు,సీసీ నాయు డు, అరుణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

ఆపిన ఆర్టీసీ సర్వీసులన్నింటిని
పునరుద్ధరించండి

» ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జనవరి 2: ఆదాయం రావడం లేదన్న కారణంతో వెంకటగిరి డిపో నుంచి ఇతర ప్రాంతాలకు నడపుతూ నిలిపేసిన ఆర్టీసీ సర్వీసులన్నింటిని పునరుద్ధరించాల్సిందిగా డిపో మేనేజర్ పెంచలయ్యకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచించారు. మంగళవారం ఆయన స్వగృహంలోని పార్టీ కార్యాలయంలో ఆర్టీసీ సేవలపై ఆయన డిపో మేనేజర్, సిబ్బందితో సమీక్షించారు. వెంకటగిరి- చెన్నై సర్వీసును రెగ్యులర్ సర్వీసుగా నడపాలన్నారు. అదేవిధంగా రాజావీధిలో బస్సులు రానివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని దీంతో తూర్పు వీధిలోనే బస్సులు నడపడంతో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయని ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఇందుకు స్పందించిన ఆయన ఈ విషయంపై డీఎస్పీతో చర్చించి సమస్య పరిష్కరించేలా చర్యలు చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద, పట్టణ పార్టీ అధ్యక్షుడు మంకు ఆనంద్, ఆర్టీసీ ఎన్ఎంయూ శివాజీ, నేషనల్‌మజ్దూర్ యూనియన్ నాయకులు, తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించండి

వెంకటగిరి(టౌన్), జనవరి 2: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వాడుకల్లోకి తీసుకుని రావాలని ఎంపీడీవో నాగమణి అన్నారు. మంగళవారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా పాపామాంబాపురంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ బహిరంగ విసర్జనను దూరం చేయాలన్నారు. మరుగుదొడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిణి శిరిషా, సాంఘీక సంక్షేమ శాఖ అధికారిణి రాజ్‌దెబొరా, ఉపాధి సిబ్బంది, వీఆర్‌వో, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు హై పవర్ కమిటీ

రాపూరు, జనవరి 2: ఇంటర్మీడియెట్ పరీక్షలు సజావుగా సాగేందుకు హై పవర్ కమిటీ వేస్తున్నట్లు జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి బీ. వెంకయ్య తెలిపారు. రాపూరు సీవీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాక్టికల్స్, పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. ఇక్కడి కళాశాల నూతన భవనాలకు రూ.1.90లక్షలు మంజూరుచేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుచరిత, అధ్యాపకులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్లు

డక్కిలి, జనవరి 2 : అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రెండు కళ్లని జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని డి వడ్డిపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో జన్మభూమి కార్యక్రమాలకు సమస్యలపై అర్జీలు కుప్పలు తెప్పలుగా వచ్చిపడే వని చెప్పారు. కాని నేడు పెన్షన్లు, రేషన్ కార్డులు కావాలని అర్జీలు ఇచ్చేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఏమి చేయకపోవడం వల్లే అర్జీలు వచ్చేవని చెప్పారు. కాని టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడన్నరేళ్లలో ప్రజల సమస్యలు దాదాపుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. దీపం పథకం కింద 20 మందికి గ్యాస్ కనెక్షన్లు మంజూరు కాగా వాటికి సబ్సిడీ పోను మిగిలిన సొమ్మును ఆ గ్రామానికి చెందిన చింతమాను పెంచలయ్య, వెంకటపతి, బంగారుబాబుకు అందజేశారు. అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలైన మహిళలకు బహుమతులను అందజేశారు. గర్భిణులకు సర్పంచు వెంచమ్మ, ప్రత్యేక అధికారిణి సీమంతాలు నిర్వహించారు. ఆల్తూరుపాడు, సంగనపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి ఉమాదేవి, తహసీల్దారు మున్వీరు బాషా, ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దారు హరికృష్ణ, ఏవో సుజాత, ఆల్తూరుపాడు సర్పంచు మునిరత్నం, ఆసుపత్రి సలహా కమిటీ చైర్మన్ చెలికం బాస్కరరెడ్డి, దేవులపల్లి ఎంపీ టీసీ గడ్డం రామిరెడ్డి తదితరులు ఉన్నారు.



జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో అర్హులకు దీపం కనెక్షన్లు అందజేస్తున్న రామచంద్రయ్య నాయుడు

ఉగాది నాటికి అన్నింటిని సమకూర్చుతాం

» టీడీపీ జిల్లా కార్యదర్శి

ఆదూరుపల్లి, తూమాయి (రాపూరు) జనవరి 2: పేద ప్రజలందరికీ ఉగాది నాటికి అన్ని వసతులు సమకూర్చుతామని టీడీపీ జిల్లా పార్టీ కార్యదర్శి నువ్వుల శివరామకృష్ణ తెలిపారు. మండలంలోని ఆదూరుపల్లి, తూమాయి గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుక, కొత్త రేషన్‌కార్డులు, బీమా బాండ్లు పేద ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్లపూడి రాఘవరెడ్డి, జూపల్లి ప్రకాశరావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు అనూరాధ, మండలస్థాయి అధికారులు, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్ చాంపియన్ షిప్
రాపూరు విద్యార్థుల కైవసం



విజేత విద్యార్థులతో హెచ్ఎం, పీడీ, పీఈటీలు

రాపూరు, జనవరి 2: వెంకటగిరి నియోజకవర్గస్థాయిలో జరిగిన గ్రిగ్ చాంపియన్ షిప్‌ను రాపూరు చెన్ను రామచంద్రారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవశం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు మంగళవారం ప్రకటించారు. వెంకటగిరిలో మూడు రోజులపాటు 96వ గ్రిగ్స్ పోటీలు జరిగాయన్నారు. అలాగే పీడీ ప్రదీప్‌కుమార్‌ను ఘనంగా సన్మానించి మరిన్ని పతకాలు తీసుకురావాలని కోరారు.

ప్రజా అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

వెంకటగిరి, జనవరి 2: ప్రజా అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని 1,2,3 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో పాల్గొన్న ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్, మున్సి పల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, ఆయా వార్డు కౌన్సిలర్లు చెంగారావు, ఏళ్ల కాంతారావు, ఆవుల ప్రహ్లాద తదితరులు ఉన్నారు.

ఎన్ఎస్ఎస్‌తో క్రమ శిక్షణ

వెంకటగిరి,జనవరి 2: ఎన్ఎస్ఎస్ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సమాజసేవ అవలంబిస్తుందని విశ్వోదయ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్ అన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరాల వలన ఆయా ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ అధికారి కటారి జానకిరామయ్య, అధ్యాపకుడు డాక్టర్ శేషు, తదితరులు ఉన్నారు.

సేల్‌టాక్స్ దాడులు

వెంకటగిరి(టౌన్), జనవరి 2: పట్టణంలోని పలు దుకాణాలపై జిల్లా కమర్షియల్ టాక్స్ అధికారి (డీసీటీవో) గోపీచంద్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం తన బృందంతో దాడులు నిర్వహించారు.



దుకాణాలు మూసి ఉన్న దృశ్యం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల అంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

లక్ష్యం 850... చేసింది 5!

- వేసక్టమీ శస్త్రచికిత్సలపై నిర్లక్ష్యం
- కు.ని.లో వైద్య ఆరోగ్య శాఖ తీరిది!

నెల్లూరు (వైద్యం), జనవరి 2 : కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయండి.... మహిళలకు నిర్వహించే ట్యూబెక్టమీ ఆపరేషన్లతోపాటు మగ వారికి వేసక్టమీ ఆపరేషన్లు తప్పని సరిగా చేపట్టండి... అనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సూచనలు జిల్లాలో అమలు కావడం లేదు. క్షేత్ర స్థాయిలో కుటుంబ నియంత్రణ(కు.ని.) శస్త్ర చికిత్సలు సరిగ్గా జరగడం లేదు. ట్యూబెక్టమీ లక్ష్యాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సత్ఫలితాలు సాధిస్తున్నా వేసక్టమీలో మాత్రం వెనుకబడి ఉంది. గత మూడేళ్లలో 3,200పైగా వేసక్టమీ ఆపరేషన్లు చేయాల్సి ఉండగా 56 మాత్రమే చేశారంటే వైద్యాధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది. ప్రతి ఏడాది ట్యూబెక్టమీ ఆపరేషన్ల లక్ష్యం 22 వేలకుపైగా ఉండగా, 1200 వరకు వేసక్టమీ ఆపరేషన్లు చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఆపరేషన్ చేయించుకుంటే రూ.1100 పారితోషికం కూడా లభిస్తుంది. ఈ ఏడాది లక్ష్యం 850కాగా ఐదంటే ఐదు



శస్త్రచికిత్సలు మాత్రమే చేయడం గమనార్హం.

గడిచిన ఐదేళ్లలో వేసక్టమీ ఆపరేషన్లు ఇలా..

సంవత్సరం	లక్ష్యం	చేసినవి
2013-14	1200	32
2014-15	1200	34
2015-16	1200	27
2016-17	1200	24
2017-18	850	5

అవగాహన కార్యక్రమాలేవి?

జిల్లా వ్యాప్తంగా 75 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. 477 ఉప ఆరోగ్య కేంద్రాలు, 14 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ప్రధాన వైద్యశాలతోపాటు వైద్య విధాన పరిషత్‌కు సంబంధించిన ఏరియా ఆసుపత్రులు మూడు ఉన్నాయి. వాటిలో కు.ని. శస్త్ర చికిత్సలు విధిగా జరగాలి. దీనిపై గ్రామీణ స్థాయిలో మగ వారికి కూడా అవగాహన కల్పించాల్సి ఉంది. తద్వారా వేసక్టమీ లక్ష్యాలను పూర్తి చేయాలి. అయితే ఈ ఆపరేషన్లపై వైద్యులు ఆసక్తి చూపడం లేదు. గ్రామస్థాయిలో అవగాహన కల్పించడంలో వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రచారం కోసం ప్రభుత్వం లక్షల రూపాయిలు ఖర్చు చేస్తున్నా ఫలితాలు మాత్రం రావడం లేదు.

వేసక్టమీపై దృష్టి పెడుతున్నాం

వేసక్టమీ ఆపరేషన్లలో వెనుకబడ్డ మాట వాస్తవమే. అయితే ప్రస్తుతం ప్రత్యేక శిబిరాల ద్వారా వేసక్టమీ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాం. దీనిపై మగ వారిలో అవగాహన తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. కోతలేని, కుట్లులేని ఆధునిక శస్త్ర చికిత్స ద్వారా వేసక్టమీ చేయిస్తున్నాం. **- డాక్టర్ వరసుందరం, డీఎంహెచ్‌వో**

నేటి నుంచి 'సంకల్పం'

- 'పది'లో ఉత్తమ ఫలితాలే లక్ష్యం
- ప్రతిరోజూ స్లిప్ టెస్టులు... ఒకటే పశ్నపత్రం
- ముగ్గురు నోడల్ అధికారుల నియామకం



మాట్లాడుతున్న డీఈవో శామ్యూల్

నెల్లూరు (క్యాంపస్), జనవరి 2 : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు, గ్రేడ్లు పెంచేందుకు జిల్లా విద్యాశాఖ సంకల్పం కార్యక్రమాన్ని చేపట్టింది. చిత్తూరు జిల్లాలో గతేడాది అమలు చేసిన విధంగా ఈ సంవత్సరం నెల్లూరు జిల్లాలో స్వల్ప మార్పులతో ఈ కార్యక్రమాన్ని బుధవారం నుంచి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని డీఈవో శామ్యూల్ మంగళవారం సెయింట్ జాన్స్ పాఠశాలలో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో...

జిల్లాలో ప్రభుత్వ, మున్సిపల్, కార్పొరేషన్, జిల్లా పరిషత్, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు 328 ఉండగా వాటన్నింటిలో బుధవారం సంకల్పం కార్యక్రమం మొదలవనుంది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 23వ తేదీ వరకు 35 రోజులపాటు కొనసాగుతుంది. పదోతరగతి విద్యార్థులకు జరిగిన సిలబస్ మొత్తాన్ని మరోసారి ఈ 35రోజుల్లో రివిజన్ చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. పదో తరగతిలో మొత్తం ఏడు పాఠ్యాంశాలు ఉండగా ఒక్కోదానిని ఐదు భాగాలుగా విభజించి బోధిస్తారు. ప్రతిరోజు సాయంత్రం ఆ రోజు జరిగిన రివిజన్‌కు సంబంధించి స్లిప్‌టెస్ట్ నిర్వహిస్తారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల విద్యార్థులకు ఒకే ప్రశ్న పత్రం ద్వారా ఈ పరీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 గంటల నుంచి 45 నిమిషాలపాటు పరీక్ష సాగుతుంది. ఈ సంకల్పం కార్యక్రమ నిర్వహణకు ముగ్గురు నోడల్ అధికారులను నియమించారు. నెల్లూరు డివిజన్‌కు నరసాపురం పాఠశాల హెచ్‌ఎం జీ శ్రీనివాసులు, గూడూరు డివిజన్‌కు గిద్దలూరు హెచ్‌ఎం శోభనాద్రి, కావలి డివిజన్‌కు సర్వాయపాళెం హెచ్‌ఎం సత్యనారాయణను నోడల్ అధికారులుగా నియమించారు. వీరు ప్రతిరోజు సాయంత్రం 3.30గంటలకు ఆయా డివిజన్ల పరిధిలోని పాఠశాల హెచ్‌ఎంలకు వాట్సప్ ద్వారా ప్రశ్నపత్రాన్ని పంపుతారు. ఆ మేరకు హెచ్‌ఎంలు పరీక్ష నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని డీఈవో, డిప్యూటీ ఈవోలు పర్యవేక్షిస్తారు.

పక్షుల పండుగ సందర్భంగా
6 నుంచి జిల్లాస్థాయి క్రీడా పోటీలు

సూళ్లూరుపేట, జనవరి 2: పక్షుల పండుగ సందర్భంగా ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు జిల్లా క్రీడా సాధికార సంస్థ సూళ్లూరుపేటలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. జూనియర్ కళాశాల ఆవరణలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పురుషులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, మహిళలకు టెన్నీకాయిట్, త్రోబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు పక్షుల పండుగ చివరి రోజు 9వ తేదీ ముఖ్యఅతిథులచే బహుమతి ప్రదానం జరుగుతుందని వెల్లడించారు. ఈ పోటీల్లో పాల్గొనాలనుకొనే క్రీడాకారులు తమజట్టు సభ్యుల పేర్లతో ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫోన్‌ద్వారా, పోస్టు ద్వారా దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. వివరాల కోసం కే, లీలాకుమార్ ఫోన్ 9490125656, ఇంద్రజిత్‌యాదవ్ 9441151817ను సంప్రదించాలని తెలిపారు.

డిప్యూటీ సర్వేయర్ల సర్టిఫికెట్లు పరిశీలన

నెల్లూరు(కలెక్టరేట్), జనవరి 2 : సర్వే, భూ రికార్డుల శాఖకు ఏపీపీఎస్సీ ద్వారా డిప్యూటీ సర్వేయర్ల ఎంపికలో భాగంగా అభ్యర్థుల సర్టిఫికెట్లను ఆ శాఖ ఏడీ ఏ కనక ప్రసాదరావు మంగళవారం పరిశీలించారు. డిప్యూటీ సర్వేయర్లుగా 20 మందిని జిల్లాకు కేటాయించగా వారి సర్టిఫికెట్ల పరిశీలన జరిగింది. పోస్టింగ్ ఇచ్చిన తరువాత నాలుగు నెలలపాటు శిక్షణ ఉంటుందని ఏడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంటు శాంతి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

5న చలో విజయవాడ

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 2 : ఎస్‌బీఐ సెలెక్టెడ్ ప్యానల్ ఉద్యోగులందరికీ శాశ్వత జీవనోపాధి కల్పించాలని ఆ ప్యానెల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర్ బాషా, కార్యదర్శులు ఎల్‌ఎం విజయకుమార్, పీ ఆనంద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తమ పోరాటం 21 ఏళ్లుగా సాగుతోందని, తమకు అనుకూలంగా 1998, 2005, 2014లో వచ్చిన హైకోర్టు తీర్పుల ప్రకారం శాశ్వత ఉద్యోగం కల్పించాల్సి ఉన్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ నెల 5న విజయవాడలో ధర్నా చేస్తున్నామని సెలెక్టెడ్ ఉద్యోగులందరూ హాజరుకావాలని కోరారు.

'బొల్లినేని' మెడ్‌స్కిల్స్ శిక్షణ

నెల్లూరు (వైద్యం), జనవరి 2 : బొల్లినేని మెడ్‌స్కిల్స్ ద్వారా పారామెడికల్, నర్సింగ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ హెడ్ నాగేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి పూర్తి చేసిన వారికి రెండు కోర్సుల్లో, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారికి 16 కోర్సుల్లో, డిగ్రీ పూర్తి చేసిన వారికి 5 కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 7337362529, 9492009083 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	89
లేయర్	54
స్కిన్ చికెన్	146
స్కిన్‌లెస్ చికెన్	172
లేయర్ మాంసం	92

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	96
లేయర్ లైవ్	60
స్కిన్ చికెన్	156
స్కిన్‌లెస్	182
లేయర్	102

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	38.061 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	421 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో :	3,200 క్యూసెక్కులు
ఆవిరి :	127 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం	10.6 అడుగులు
కనిగిరి కాలువ	1575 క్యూసెక్కులు
ఎడమ కాలువ	850 క్యూసెక్కులు
కనుపూరు కాలువ	500 క్యూసెక్కులు
బీపీఆర్ కాలువ	780 క్యూసెక్కులు
నెల్లూరుచెరువుకాలువ	30 క్యూసెక్కులు

బంగారం, వెండి ధరలు


22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	2,816
సవర (8 గ్రాములు)	22,528
వెండి కిలో ధర	41,800
వెండి గ్రాము ధర	41.80

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.800 నుంచి రూ.1400 వరకు

పండ్లు: రూ.600 నుంచి రూ. 800 వరకు



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అధ్మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అధ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు


చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి







సంతోషాలు రెట్టింపు చేయడానికి సరికొత్త
ఆఫర్లతో
మీ ముందుకు వచ్చాయి
సంతోషాల సంక్రాంతి వేడుకలు
మెన్స్ వేర్ & కిడ్స్ వేర్‌లో లేటెస్ట్ కలెక్షన్స్
అత్యాధునిక షోరూం అంతర్జాతీయ ఫ్యాషన్స్
కేవలం 150 రూ. నుండి మొదలు
కాస్ట్ to కాస్ట్ సేల్
మార్కెట్‌లో ఎక్కడా దొరకని వెరైటీలు నమ్మశక్యంగాని
అతి తక్కువ ధరలతో
1+1
BUY 1 GET 2
FLAT 30% OFF
BUY 1 GET 1
FLAT 50% OFF
For ₹999 GET 3
ఇంకా మరెన్నో
SOUTH INDIA shopping mall
A2B రెస్టారెంట్ ప్రక్కన, మద్రాస్ బస్టాండ్ సెంటర్, GT రోడ్, నెల్లూరు
SBI Card
Extra 5% Cashback*
*Min. txn: ₹3,500, Max Cashback: ₹1,000 per card account. Validity: 20 Dec '17 - 14 Jan '18. T&C Apply.



సంక్రాంతి సంబరాలు
₹10,000/- వస్త్రాల కొనుగోలుపై
₹2500/- వస్త్రాలు ఉచితం
శారీస్‌పై Flat 50% డిస్కౌంట్
ప్రత్యేక కౌంటర్లలో
₹5,000/- వస్త్రాల కొనుగోలుపై ₹750/- వస్త్రాలు ఉచితం
₹2,000/- వస్త్రాల కొనుగోలుపై ₹500/- వస్త్రాలు ఉచితం
₹1,000/- వస్త్రాల కొనుగోలుపై ₹250/- వస్త్రాలు ఉచితం
*షరతులు వర్తిస్తాయి
1+1, డిస్కౌంట్ ఆఫర్లపై ఈ ఆఫర్ వర్తించదు.
R.S.Brothers వారి
R9000
శారీస్ - రెడీమేడ్స్ - టెక్స్‌టైల్స్
పినాకిని సూపర్ మార్కెట్, జి.టి.రోడ్, నెల్లూరు. ఫోన్ : 0861-6452900

ప్రైవేట్ వైద్యశాలల్లో సేవలు బంద్

నాయుడుపేటరూరల్, జనవరి 2: మెడికల్ కౌన్సిల్ (ఎంసిఐ)ను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలల్లో వైద్య సేవలు నిలిపివేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రతి వైద్యశాల బయట దీనికి సంబంధించిన వివరాలను పొందుపరచిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.



సంక్షిప్తం

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయండి

పెళ్లకూరు, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం అమలు సక్రమంగా లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగినేని కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. మంగళవారం మండలంలోని శిరసనంబేడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంపై ముందుగా గ్రామాల్లో ప్రచారం లేనందువల్ల ప్రజలు కార్యక్రమానికి పలచగా హాజరవుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రచారం చేయాలలని కోరారు. పార్టీలకు అతీతంగా పనిచేయాల్సిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఈయనతోపాటు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బిరదవాడ మునిచంద్ర ఉన్నారు.

లారీ బోల్తాపడి ఇద్దరికి గాయాలు


శ్రీనివాసులరెడ్డి

ఓజిలి, జనవరి 2: మండలంలోని రాచపాళెంకు సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాదుకు జరిగిన ప్రధాన్, శ్రీనివాసులరెడ్డికి గాయాలయ్యాయి. సూళ్లూరుపేట నుంచి లారీలో హైదరాబాదు వెళ్తుండగా రాచపాళెం సమీపంలోకి వచ్చేసరికి లారీ అదుపుతప్పి బోల్తా పడింది. లారీ డ్రైవర్ చంద్రమోహన్, రమేష్‌లు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. హైదరాబాదు నుంచి ఆస్‌బెస్టాస్ రేకుల లోడ్‌తో సూళ్లూరుపేటకు వెళ్లి దించి తిరిగి హైదరాబాదుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధితులను 108 సిబ్బంది చికిత్స కోసం నాయుడుపేటకు తరలించారు.


చికిత్స పొందుతున్న ప్రధాన్

సినిమా గైడ్

నాయుడుపేట

శ్రీవెంకటేశ్వర	:	ఎంసీఏ
మురారి	:	ఆక్సిజన్
సీఎస్ తేజ	:	హలో

సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి	:	ఎంసీఏ
ఎన్‌వీఆర్	:	హలో


చంద్రన్న బీమా పత్రాలు అందజేస్తున్న పరసా, నెలవల



చిట్టమూరు: జన్మభూమిలో అధికారులు, తదితరులు


తిమ్మాజికండ్రిగ సభలో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

నాయుడుపేట, జనవరి 2: పేదల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. నాయుడుపేట పట్టణంలోని 1వ వార్డు, 2వ వార్డు తుమ్మూరులో మంగళవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాజీమంత్రి పరసారత్నంతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు రుణమాఫీ కోసం రూ.26వేల కోట్లు వెచ్చించి రైతుకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. మాజీ మంత్రి పరసా రత్నం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను పూర్తి చేయడం టీడీపీ ప్రభుత్వ హయాంలోనే జరుగుతుందన్నారు. నాయుడుపేట పట్టణంలో అర్హులైన వారికి జీప్లస్ 5 గృహాలను నిర్మించి త్వరలోనే గృహ ప్రవేశాలు చేయబోతున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జన్మభూమి మానసపుత్రిక అన్నారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డివిజన్ జన్మభూమి-మాఊరు ప్రత్యేక అధికారి శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి, ఆర్డీవో శీనానాయక్, ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారి శోభారాణి, ఎంపీపీ కన్నెమ్మ, సీడీసీ మాజీ చైర్మన్ రఘునాథరెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, కమిషనర్ ఉమామహేశ్వరరావు, 1, 2 వార్డు కౌన్సిలర్లు పసల సువర్ణ, శివకుమార్‌రెడ్డి, పసల గంగాప్రసాద్, ఎంపీటీసీ పనబాక భూలక్ష్మి, పొట్లాపూడి రాజేష్, సుధీర్, ఆర్‌ఐ శిరీషా, రేవతి తదితరులు ఉన్నారు.

నాయుడుపేటరూరల్, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు పరుస్తున్న చంద్రన్న బీమాతో పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని తిమ్మాజికండ్రిగలో మంగళవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అలాగే చిలమత్తూరు గ్రామంలో ఎంపీడీవో శివయ్య అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు, కామిరెడ్డి రాజారెడ్డి, తహసీల్దార్ మైత్రేయ, సర్పంచు పిల్లేటి రమణయ్య, జడ్పీటీసీ శ్రీరాంప్రసాద్, ఎంపీటీసీ యేసుదాసు, వ్యవసాయశాఖ అధికారిణి నందిమండలం కవిత పాల్గొన్నారు.

మానమాల(ఓజిలి), జనవరి 2: మండలంలోని మానమాలలో జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం పాల్గొని మాట్లాడారు. పంచాయతీ సర్పంచు ఉచ్చూరు శోభారాణి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో కురుగొండ, కుందాం సొసైటీ అధ్యక్షులు ఉచ్చూరు సుబ్బారెడ్డి, కనుమూరు గోపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాశరావు, కన్వీనర్ విజయకుమార్‌నాయుడు, మాజీ కన్వీనర్ ఎద్దల ధనంజయరెడ్డి, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొండవల్లిపాడు పంచాయతీలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం వాగ్వివాదం జరిగింది. అలాగే మండలంలోని కురుగొండలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

చిట్టమూరు, జనవరి 2: మండలంలోని ఎల్లూరులో ఎంపీడీవో సురేష్‌బాబు, బురదగాలి కొత్తపాళెంలో తహసీల్దారు చంద్రశేఖర్, మల్లాంలో ఈవోపీఆర్‌డీ వీరబ్రహ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఉపేంద్రకుమార్, ఎంపీపీ ఎల్లశిరి మంజులమ్మ, సర్పంచులు శ్రీపతి రత్నమ్మ, పెళ్లూరు సౌజన్య, సునీల్‌రెడ్డి, ఎంపీటీసీలు అశోక్, సుభాషిణి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి చిన్నారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెళ్లకూరు, జనవరి 2: మండలంలోని తాళ్వాయిపాడు, శిరసనంబేడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమ నోడల్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, మాజీమంత్రి పరసా రత్నం ప్రజలనుద్దేశజంచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగజ్యోతి, తహసీల్దార్ నాగరాజలక్ష్మి, ఎంపీడీవో నాగప్రసాద్, సర్పంచు గంగాబత్తిన అనురాధ, గూడూరు రఘునాథరెడ్డి, మురళీకృష్ణారెడ్డి, రమేష్‌నాయుడు, ప్రసాద్‌నాయుడు, శివకుమార్ మొదలియార్, నాగేంద్రరెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, సంచి కృష్ణయ్య, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్‌కు కృషి చేస్తా


చదలవాడకు జ్ఞాపిక అందజేస్తున్న నాయకులు

నాయుడుపేట, జనవరి 2: నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలకు తనవంతు కృషి చేస్తానని టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి అన్నారు. పినాకిని ఎక్స్‌ప్రెస్ నిలుపుదలపై చదలవాడ స్వగృహంలో ప్రత్యేకంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. దీనివల్ల తమకేంతో ఉపయోగంగా ఉందని, జనశతాబ్ది నిలుపుదలకు కూడా సహకరించాలని పట్టణ ప్రజలు కోరారు. స్పందించిన చదలవాడ రైల్వే మంత్రితో గతంలోనే జనశతాబ్ది నిలుపుదలకు కూడా ప్రయత్నించానన్నారు. ఈ కార్యక్రమంలో కరీంబాయి చెంచయ్య, మాలేపాటి చంద్రశేఖర్‌నాయుడు, జువ్వలపాళెం మాజీ సర్పంచు కోప్పోలు సుబ్రహ్మణ్యం, వాసు, పల్లేటి చంద్రశేఖరం, జి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె.సుల్తాన్, హనుమంతరావు పాల్గొన్నారు.

మానసాదేవికి నాగపడిగలు బహూకరణ


నాగపడిగలను అందజేస్తున్న శివశంకర్‌రెడ్డి

నాయుడుపేట, జనవరి 2: శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు వద్ద వెలసిన మానసాదేవికి పట్టణానికి చెందిన వెంకటరమణ ట్రెడర్స్ యజమాని శివశంకర్‌రెడ్డి మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయ చైర్మన్ వాసుకు నాగపడిగలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శీనయ్య, దశయ్య, చంద్రయ్య, రవీంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆదర్శ సర్పంచుకు అభినందనలు

పెళ్లకూరు, జనవరి 2: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు స్వచ్ఛభారత్‌ను స్వచ్ఛందంగా అమలు చేస్తున్న తాళ్వాయిపాడు పంచాయతీ సర్పంచు గంగాబత్తిన అనురాధ, ఆమె భర్త శ్రీనివాసులను జన్మభూమి-మాఊరు నోడల్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు. గ్రామంలో చెత్తతో సంపద అనే నినాదంతో తడిపొడి చెత్తల వినూత్న పథకాన్ని ఆయన సందర్శించి అభినందించారు.


కూరగాయల పంటను పరిశీలిస్తున్న అధికారులు

ఏఎంసీ ఉపాధ్యక్షుడికి సన్మానం

పెళ్లకూరు, జనవరి 2: జిల్లా టీడీపీ ఎస్సీసెల్ కార్యదర్శి పునబాక పోలయ్య నాయుడుపేట ఏఎంసీ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. పెళ్లకూరులో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పునబాక పోలయ్యను టీడీపీ కార్యకర్తలతోపాటు వివిధ పార్టీలకు చెందిన దళిత నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ దళితుల అభ్యుదయానికి గుర్తించిన ఏకైకపార్టీ తెలుగుదేశంపార్టీ అని కొనియాడారు. మాజీమంత్రి పరసా వెంకటరత్నం తనకు ఏఎంసీ ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దామతొట్టి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల కమిటీ ఎంపిక

చిట్టమూరు, జనవరి 2: మండలం నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం కమిటీని మల్లాంలో మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ సభ్యులు మాముడూరు మస్తానయ్య, గురుమూర్తిలు కమిటీని ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా గిడిగి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడిగా మొగళ్లూరు కాలేషా, కోడూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా శ్యామ్, కోశాధికారి సాయిప్రసాద్‌లతో పాటు మరికొంత మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు



చెంగాళమ్మకు చండీయాగం

సూళ్లూరుపేట, జనవరి 2: చెంగాళమ్మ ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా చండీయాగం నిర్వహించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి- ప్రశాంతి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ ఛైర్మన్ వెంకటేశ్వర్లురెడ్డి, ఈవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి, పాలకవర్గ సభ్యులు ఆకుతోట రమేష్, చిట్టేటి పేరుమాల్‌లు, పులుగు శ్రీనివాసులురెడ్డితో పాటు రామకృష్ణ పాల్గొన్నారు.

సంక్షిప్తం

బియ్యపు గింజలతో ఫ్లెమింగో పెలికాన్ పక్షులు



ఫ్లెమింగో పక్షి

సూళ్లూరుపేట, జనవరి 2: జనవరి 7 నుండి జరగనున్న పక్షులపండుగను పురస్కరించుకొని సూళ్లూరుపేటకు చెందిన సూక్ష్మకళాకారిణి చలువాది మల్లివిష్ణువందన బియ్యపు గింజ



పెలికాన్ పక్షి

లతో పెలికాన్ ఫ్లెమింగో పక్షుల చిత్రాలను రూపొందించారు. బియ్యపు గింజలపై పండుగను స్వాగతిస్తూ అక్షరాలను లిఖించి వాటితో పక్షుల చిత్రాలను రూపొందించారు. పులికాట్ సరస్సుకు విచ్చేసే విదేశీ పక్షులకు విశేష ప్రచారం కలిగించాలని ఇలా బియ్యపుగింజలతో పక్షుల చిత్రాలను రూపొందించినట్లు ఆమె తెలిపారు.

ఎంఈవో రచించి స్వరపరచిన సీడీ ఆవిష్కరణ

సూళ్లూరుపేట, జనవరి 2: నెల్లూరులో మంగళవారం జరిగిన 45వ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సైన్స్, గణిత, పర్యావరణ ప్రదర్శన సందర్భంగా సూళ్లూరుపేట ఎంఈవో కటారి ఉదయ్ కుమార్ ఓ గీతాన్ని రచించారు. వాకాడు ఎంఈవో ఎం. బాబు దీనిని గానం చేశారు. నాగరత్నమ్మ, రాజ్‌కుమార్‌లు సంగీతం సమకూర్చారు. ఈ సీడీని డీఈవో శామ్యూల్ ఆవిష్కరించారు. గూడూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఖాజారహంతుల్లా, తదితరులు ఈ బృందాన్ని అభినందించారు.

కోటపోలూరులో గణిత దినోత్సవం

సూళ్లూరుపేట, జనవరి 2: కోటపోలూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం గణిత దినోత్సవం నిర్వహించారు. గత నెల పరీక్షలు జరుగుతుండటంతో ఆలస్యంగా నిర్వహించినట్లు హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. గణిత ఉపాధ్యాయినులు టీ.ఉమామహేశ్వరి, ఐ.సంగీత ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులచే గణిత నమూనాలు రూపొందించి ప్రదర్శింపచేశారు. శ్రీనివాసరామానుజం గురించి వివరించి గణితంపై విద్యార్థుల్లో ఆసక్తిని రెకెత్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు అండగా ఉండండి

ఎమ్మెల్సీ వాకాటి విజ్ఞప్తి



జన్మభూమి-మాఊరు సభలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి



నాదేళ్లవారికండ్రిగలో సభ నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

సూళ్లూరుపేట, జనవరి 2: రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి శ్రమిస్తున్న సీఎం చంద్రబాబునాయుడుకు ప్రజలు అండగా ఉండాలని నెల్లూరు ఎమ్మెల్సీ, సూళ్లూరుపేట నియోజకవర్గ 'జన్మభూమి-మాఊరు' ఇన్‌చార్జి వాకాటి నారాయణరెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని కోళ్లమిట్టలో 1, 2 వార్డులకు జరిగిన మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎన్నికల్లో చేసిన హామీలను చంద్రబాబు అమలుపరుస్తున్నారన్నారు. 24 వేల కోట్లతో రెండు దశలుగా రుణమాఫీ చేశారన్నారు. మూడోదశ రుణమాఫీకి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రతి పొదుపు మహిళకు 10వేలు ఇవ్వాలనే సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. 5వ విడత జరుగుతున్న ఈ జన్మభూమి మాఊరులో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పక్కాగృహాలు ఇస్తున్నారన్నారు. పింఛన్లు కూడా మంజూరవుతాయని చెప్పారు. చంద్రన్న బీమాతో బాధిత ప్రజలకు ఓ అన్నలా చంద్రబాబు చేయూత నిస్తున్నారన్నారు.

మోదీ చేయలేని పని చంద్రన్న చేస్తున్నారు : పరసా

మాజీమంత్రి పరసా రత్నం తనదైన శైలిలో హావభావాలతో ప్రసంగించారు. ప్రధాని మోదీ చేయలేని రుణమాఫీని రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి పనిచేయని రీతిలో చంద్రబాబు పనిచేస్తుండటంతో ప్రస్తుతం ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలు మనరాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఉత్సాహపడుతున్నారన్నారు. 2019 ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబును సీఎం చేసుకోవాలని, తెలుగుదేశంపార్టీకి ఎదురులేని రీతిలో విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్‌రావు, సీఐ కిషోర్‌బాబు, టీడీపీకి చెందిన దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ గరిక ఈశ్వరమ్మ, చిలకాయుగంధర్, కౌన్సిలర్లు వాయులూరు సరసమ్మ, బుద్ధి విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం 3, 4 వార్డుల జన్మభూమి కార్యక్రమం ఆత్రేయవీధిలో నిర్వహించారు. ఛైర్‌పర్సన్, కమిషనర్‌లతోపాటు చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు. జన్మభూమికి హాజరైన ప్రజలకు ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, పాలకవర్గ సభ్యులు ఆకుతోట రమేష్ భోజనం సమకూర్చారు. అలాగే మండలంలోని నాదేళ్ల వారికండ్రిగలో తహసీల్దార్ ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో, ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో సామాంతమల్లాంలో, ఎన్నికల డీటీ ఆధ్వర్యంలో సుగ్గుపల్లిలో, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో మంగళంపాడులో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో వేనాటి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

తడ, జనవరి 2: పేద ప్రజల సంక్షేమం కోసమే టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ఈ జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి అన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రద్దగుంట పంచాయతీలో గ్రామసభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న ఆయన ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం చంద్రన్న కానుకలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళీరెడ్డి, జడ్పీటీసీ బొమ్మన శ్రీధర్, ఎంపీడీవో రమణయ్య, ఉపమండలాధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ ఏడుకొండలు ఆధ్వర్యంలో భీములవారిపాళెంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ మనోహర్, ఇతర అధికారులు, సర్పంచు రోజారత్నం పాల్గొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ జయజయరావు ఆధ్వర్యంలోని అధికార బృందం అండగుండాల పంచాయతీలో జన్మభూమిమాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచు సాయిసుధా, ఎంపీటీసీ మల్లికార్జున, ఎంఈవో పూర్ణచంద్రరావు, ప్రత్యేక అధికారి ఓంకార్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేనాటి పరంధామరెడ్డి

'జన్మభూమి-మాఊరు'ను అడ్డుకొనేందుకు రైతుల యత్నం



గ్రామస్థులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ విజేత

దొరవారిసత్రం, జనవరి 2: మండలంలోని తీరప్రాంత గ్రామమైన మీజూరులో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభను అడ్డుకొనేందుకు రైతులు ప్రయత్నించారు. అసంపూర్తిగా ఉన్న చెక్‌డ్యామ్‌లకు నిధులు మంజూరు చేయడం లేదంటూ మీజూరు, వేలికాడు, కారికాడు గ్రామాలకు చెందిన రైతులు మీజూరు చెక్‌డ్యామ్‌ల వద్దకు చేరుకొని గ్రామంలోకి అధికారులు, ప్రజాప్రతినిధులను రానివ్వకుండా వంతనపై బైఠాయించారు. అధికారులతో పాటు, గ్రామసభకు మండల వచ్చిన జడ్పీటీసీ సభ్యురాలు ముప్పాళ్ల విజేత, టీడీపీ మండల అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి స్థానిక రైతులతో చర్చించారు. ఇప్పటికే నాలుగు చెక్‌డ్యామ్‌ల్లో ఒక దానికి రూ.28 లక్షలు మంజూరై టెండర్ కూడా పూర్తయిందని తెలిపారు. మిగిలిన చెక్‌డ్యామ్‌లకు రూ.1.30 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో టెండర్లు జరుగుతాయని తెలిపారు. దీంతో సమ్మతించిన రైతులు ఆందోళన విరమించడంతో అధికారులు గ్రామసభ నిర్వహించారు. అలాగే మండలంలోని వేణుంబాక, మీజూరు, మినమనమూడి, నేలపట్టు గ్రామ పంచాయతీల్లో జన్మభూమి - మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. అధికారులు నాలుగు బృందాలుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో వేణుబాకంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం పాల్గొన్నారు. ఈ వాకాటి మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతికి, రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రేయింబవళ్లు పనిచేస్తున్నారన్నారు. రైతులు కరువు బారిన పడకుండా అన్ని చెరువులకు తెలుగుగంగ నీటిని తీసుకువస్తానని పరసా రత్నం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్, మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దారు వెంకటేశ్వరరావు, ఈవోఆర్‌డీ రాజశేఖర్, డిప్యూటీ తహసీల్దారు వసంతమ్మ, ఎంఈవో మస్తానయ్య, నాయుడుపేట సీఐ మ్లకార్జున్‌రావు, ఎస్‌ఐ కోటిరెడ్డి, ఏఈవో గణేష్, ఏపీవో ఉషారాణి, హౌసింగ్ ఏఈ పుల్లయ్య, టీడీపీ నాయకులు మునస్వామినాయుడు, దేవాడి సుధాకర్‌రెడ్డి, వెంకటాచలంరెడ్డి, కోఅప్షన్ సభ్యులు షబ్బీర్, సుభాన్, సర్పంచు మస్తాన్‌బాబులు, రవీంద్రనాయుడు, ఏకొల్లు ఎంపీటీసీ ఉదయ్ పాల్గొన్నారు.



వేణుంబాకలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరసా

విద్యార్థులకు అభినందన



విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

సూళ్లూరుపేట, జనవరి 2: నాయుడుపేటలో జరిగిన జోనల్ గ్రిగ్ పోటీల్లో మంగళంపాడు విద్యార్థులు ప్రతిభ కనపరచి బహుమతులు సాధించినందుకు మంగళవారం పాఠశాలలో ఆ విద్యార్థులను, పీఈటీ హరయ్యను హెచ్‌ఎం రామచంద్రయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీ చైతన్యలో స్పోర్ట్స్ మీట్

సూళ్లూరుపేట, జనవరి 2: సూళ్లూరుపేట శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ప్రైమరీ చిన్నారులకు స్పోర్ట్స్‌మీట్ నిర్వహించారు. ఏజీఎం శ్రీకాంత్ క్రీడాజ్యోతిని వెలిగించారు. విజేతలకు శ్రీసిటీ ఇంజనీర్ శ్రీనివాస్ బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయిరాం, ప్రైమరీ ఇన్‌చార్జి పూర్ణిమ, డీన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న చిన్నారులు

సంక్షిప్తం

తాగునీటి పథకాలకు నిధుల మంజూరు

ఉదయగిరిరూరల్, జనవరి 2: మండలంలోని ఎస్సీ కాలనీల్లో తాగునీటి సమస్యను తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసినట్లు ఉదయగిరి ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మంగళవారం తెలిపారు. జీ.చెరువుపల్లి ఎస్సీ కాలనీకి రూ.22.50 లక్షలు, వీరారెడ్డిపల్లి ఎస్సీ కాలనీకి రూ.29 లక్షలు, ఆర్లపడియ ఎస్సీ కాలనీకి రూ.25 లక్షలు మంజూరయ్యాయన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తారన్నారు.

నేడు ఎమ్మెల్యే బొల్లినేని రాక

కొండాయపాళెం, జీ.చెరువుపల్లి గ్రామాల్లో బుధవారం జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఎమ్మెల్యే బొల్లినేని వెంకటారామారావు పాల్గొంటారని ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ దుగ్గిబోయిన వెంకంటస్వామి తెలిపారు.

మెనూ పాటించాలి

ఉదయగిరిరూరల్, జనవరి 2: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని మండల ప్రత్యేకాధికారి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అప్పసముద్రం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి రుచి చూశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారానికి మూడు కోడిగుడ్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తిరుపాలురెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాధ్యతల స్వీకరణ

ఉదయగిరిరూరల్, జనవరి 2: మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా వై.కృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కావలిలో పని చేస్తున్న ఆయన ఇక్కడికి బదిలీ కాగా ఇక్కడ పని చేస్తున్న ఏఈ రవీంద్రనాథ్ దగదర్తి మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకొంటానన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉదయగిరిరూరల్, జనవరి 2: ఉదయగిరి సబ్‌డివిజన్ పరిధిలోని సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లలో అత్యవసర మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా బుధవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ పరంజ్యోతి మంగళవారం తెలిపారు.

అభివృద్ధే నా మంత్రం : ఎమ్మెల్యే బొల్లినేని

కలిగిరి, జనవరి 2 : గ్రామాల్లో గొడవలు, కొట్లాటలు లేకుండా ప్రజలందరికి అభివృద్ధి ఫలాలు అందించడమే తనకు శ్రీరామరక్షని ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. మండలంలోని ఏపినాపి గ్రామంలో మంగళవారం జరిగిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటీవల టీడీపీ మండల కన్వీనర్‌గా ఎన్నికైన బాసిం నరసింహనాయుడు తన స్వగ్రామంలో వీధి పొడవునా పూలు జల్లుతూ, టపాకాయలు కాల్చుతూ తప్పెట్లు, తాళాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం సర్పంచు నల్లపనేని చంద్రమౌళి అధ్యక్షతన ప్రారంభమైన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ముందుగా ఎంపీడీవో కే నర్మద సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే బొల్లినేని మాట్లాడుతూ ఏపినాపి గ్రామంలో 600 మంది జనాభాకు రూ.6కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ కాదని ఏ అంటే అమరావతి, పీ అంటే పోలవరం అనే నినాదంతో చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నాడన్నారు.



జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లినేని

రహదారులకు తొలి ప్రాధాన్యం

నియోజకవర్గంలో రహదారి నిర్మాణాలకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏపినాపి, రావులకొల్లు గ్రామాలకు రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయన్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాసిం నరసింహులునాయుడు, బీవీ రామారావు, మెట్టుకూరి చిరంజీవిరెడ్డి, మద్దసాని వెంకటేశ్వరరావు, వేళ్ళ నరేంద్రబాబు, బిజ్జం కృష్ణారెడ్డి, పేరిచర్ల వెంకటసుబ్బారావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దారు పీ జనార్దనరావు ఆధ్వర్యంలో ఎరుకలరెడ్డిపాలెంలో జన్మభూమి జరిగింది. పావలా వడ్డీ అందలేదని సంఘమిత్ర అధికారులపై గ్రామ సభలో ఫిర్యాదు చేశారు. ఉపాధి హామీ సిబ్బంది ఉపయోగంలేని పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పదిరోజులు వివిధ అంశాలపై జరిగిన కార్యక్రమాల రూపకల్పనలో భాగంగా మొదటి రోజు సంక్షేమం-సంతోషం-సంతృప్తి అనే అంశంపై మంగళవారం కలిగిరి పంచాయతీలో ప్రత్యేకాధికారి, పంచాయతీ సెక్రటరీ వెలుగోటి మధు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సీహెచ్ సుమలత, వీఆర్వో హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఒప్పంద కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలిగిరి, జనవరి 2 : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ ఈ నెల మూడున కావలి డివిజనల్ కార్యాలయంలో సమస్యల పరిష్కారానికై వినతిపత్రం ఇస్తామన్నారు. 4న నెల్లూరులో టౌన్‌హాల్‌లో జరిగే ఐక్యవేదిక సభకు కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం కృష్ణ, అన్నవరం శ్రీకాంత్, వి శ్రీనివాసులు, జీ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరు ప్రారంభం

కొండాపురం, జనవరి 2 : మండల పరిధిలోని సాయిపేట, భీమవరప్పాడు పంచాయతీలలో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రారంభమైంది. సాయిపేట గ్రామంలో తహసీల్దార్ ప్రమీల, భీమవరప్పాడులో ఎంపీడీవో జీ.పిచ్చిబాబు బృందాలు కార్యక్రమంలో పాల్గొన్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మొదటిరోజు వార్డు, గ్రామ స్థాయిలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సాయిపేటలో 36, భీమవరప్పాడులో ఐదు రేషన్‌కార్డులను లబ్దిదారులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమాలలో నాయకులు జీ.నరసింహులు, దామా మహేశ్వరరావు, బొట్లగుంట హరిబాబు, వై.కృష్ణయ్య, కే.వీ రమణారావు, చాగంటి కృష్ణ, బొల్లినేని వెంకటరమణయ్య, ఎంఈవో కే.రవికుమార్ పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

కొండాపురం, జనవరి 2: చంద్రన్న సంక్రాంతి కానుకలు మంగళవారం మండలంలోని సాయిపేట పంచాయతీ వెల్లటూరివారిపాలెం రేషన్ దుకాణంలో పంపిణీ చేశారు. జడ్పీటీసీ దామా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పండుగలు సుఖసంతోషాలతో చేసుకోవాలని ప్రభుత్వం ఈ కానుకలు అందచేస్తోందన్నారు. ఈ రేషన్ దుకాణం పరిధిలోని 682 మంది లబ్ధిదారులకు ఈ కానుకలు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రామమూర్తినాయుడు, డీలరు దామా రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో గర్భిణులకు మెరుగైన ఆరోగ్యం



గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న మన్నేటి వెంకటరెడ్డి

ఉదయగిరిరూరల్, జనవరి 2: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతో గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని ఉదయగిరి ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అప్పసముద్రం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన గర్భిణుల సీమంతాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు చేయించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఎంఎస్‌ఎవై కింద ప్రతినెలా 9వ తేదీన వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం వారికి రవిక, పండ్లు, పసుపుకుంకుమతోపాటు ప్రోత్సాహక నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఈస్టర్ రాణి, వైద్యాధికారిణి శ్రీకళ, ఆరోగ్య బోధకుడు వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినికి అభినందన



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఉదయగిరి, జనవరి 2: వింజమూరులో జరిగిన జోన్ లెవల్ గ్రిగ్ పోటీల్లో సీనియర్ విభాగంలో కేవీ ప్రవల్లిక సత్తా చాటింది. గడ్డంవారిపల్లి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని సీనియర్ విభాగం బాలికల వంద మీటర్ల పరుగు పందెంలో జోన్‌స్థాయిలో ప్రథమస్థానం సాధించింది. విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌వీ నారాయణ, ఉపాధ్యాయులు వెంకటేష్, కరీముల్లాహుస్సేన్, ప్రకాశరావు, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు అభినందించారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి

ఉదయగిరిరూరల్, జనవరి 2: వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని ఉదయగిరి ఏడీఈ పరంజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చవటపల్లి క్రషర్‌ను పరిశీలించి విద్యుత్ రీడింగ్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో నెలకు రూ.లక్ష బిల్లులు వచ్చే కనియంపాడు కోల్డ్‌స్టోరేజీ, మెరిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, టోల్‌ప్లాజా, క్రషర్లు తదితర వాటి వద్ద ప్రతినెలా మీటర్ రీడింగ్ నమోదు చేస్తామన్నారు. సబ్ డివిజన్ పరిధిలో బిల్లుల వసూలు సంతృప్తికరంగానే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



క్రషర్ వద్ద మీటర్ రీడింగ్ పరిశీలిస్తున్న ఏడీఈ పరంజ్యోతి



దుత్తలూరు: కానుకలు అందచేస్తున్న విజయరామిరెడ్డి

పేదలు సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలి : కంభం

దుత్తలూరు, జనవరి 2: పేదలు సుఖసంతోషాలతో పండుగు జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా చంద్రన్న సంకాంత్రి కానుకలు అందచేస్తుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి తెలిపారు. మంగళవారం దుత్తలూరులోని చౌక దుకాణంలో వినియోగదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, జడ్పీటీసీ చీదర్ల మల్లికార్జున, మండల కన్వీనర్ గురవారెడ్డి, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో నరసింహారావు, సర్పంచులు మాల్యాద్రి, నాగమ్మ పాల్గొన్నారు.

వరికుంటపాడు, జనవరి 2: విరువూరులో మాజీ ఏఎంసీ చైర్మన్ చంద్ర మధుసూదన్‌రావు చంద్రన్న సంక్రాంతి సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తహసీల్దారు శ్రీనివాసులు, సర్పంచు బత్తల కాంతమ్మ, ఏఎంసీ డైరెక్టర్ ముజ్జే లక్ష్మీనారాయణ, డీలర్ మూలె రామ్మోహన్‌రెడ్డి, కె.రంగయ్య, పీ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



వరికుంటపాడు: సరుకులు అందచేస్తున్న చంద్ర

పింఛన్ పంపిణీలో సర్వర్ సమస్య

ఉదయగిరి, జనవరి 2: పింఛన్ పంపిణీకి సర్వర్ సమస్య ఏర్పడింది. దీంతో మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో పింఛన్ల పంపిణీలో ఇబ్బంది కలుగుతోంది. మంగళవారం ఉదయగిరి పంచాయతీలో ఇదే సమస్యతో వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. రచ్చబండపై పింఛన్ కోసం నిరీక్షించారు.



సంక్షిప్తం

నాగారప్పమ్మకు ప్రత్యేక పూజలు

ఉదయగిరిరూరల్, జనవరి 2: పట్టణంలోని కావలి మంగళగిరి కాలనీకి సమీపంలో ఉన్న నాగారప్పమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు కాయాకర్పూరం అందచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

దాడి ఘటనపై కేసు నమోదు

సీతారామపురం, జనవరి 2: తప్పుడు లెక్కలు చూపించాలని కోపోద్రిక్తుడైన కప్పా నరసింహారాజుపై బడబాగ్ని నరసింహారాజు దాడి చేసిన గాయపర్చినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇరువురు కలిసి రూ.10 లక్షల చెక్‌డ్యాం పని చేయగా అందులో రూ.30 వేలు తప్పుడు లెక్కలను కప్పా నరసింహారాజు చూపాడని కోపోద్రిక్తుడైన బడబాగ్ని నరసింహారాజు పుర్తజక దిగాడు. ఈ ఘటనలో కప్పా నరసింహారాజుకు రక్త గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివరాకేష్ తెలిపారు.

విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి

వింజమూరు, జనవరి 2: విద్యార్థుల బోధనా అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని డివిజనల్‌స్థాయి మానటరింగ్ టీం సభ్యులు పి.మహేష్ అన్నారు. మంగళవారం స్థానిక పాతూరు పాఠశాలను వారు పరిశీలించారు. పాఠశాల రికార్డులతోపాటు మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులు విద్యలో రాణించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కొండారెడ్డి, ఉపాధ్యాయిని ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొరాయించిన పల్లెవెలుగు బస్సు

సీతారామపురం, జనవరి 2: సీతారామపురం నుంచి ఉదయగిరికి వెళ్లే ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు సర్వీసు మంగళవారం స్థానిక అలుగు ప్రాంతం వద్ద అర్థాంతరంగా ఆగి మొరాయించింది. దీంతో అందులోని ప్రయాణికులంతా కిందకు దిగి బస్సును ముందుకు, వెనుకకు నెట్టినా ప్రయోజనం శూన్యమైంది. చివరకు పలువురు స్థానికులు సైతం సహాయం చేపట్టి బస్సును బలంగా వెనక్కి నెట్టడంతో ఎట్టకేలకు స్టార్ట్ అయ్యింది.



సమస్యల పరిష్కారం కోసమే 'జన్మభూమి'



వింజమూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లినేని



ఉదయగిరి: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నారాయణ



ఉదయగిరిరూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, తదితరులు

» ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు

వింజమూరు, జనవరి 2: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చాకలకొండలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జనార్దనపురం రోడ్డుకు రూ.3 కోట్లు నిధులు తెచ్చామన్నారు. రూ.90 కోట్లతో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. రూ.27 కోట్లతో వింజమూరు పట్టణానికి సోమశిల జలాలను రప్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రామిరెడ్డి, ఎంపీడీవో పద్మ, తహసీల్దారు మస్తానయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉదయగిరి, జనవరి 2: మండలంలోని శకునాపల్లిలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మండల టాస్క్‌ఫోర్స్ అధికారి కె.నారాయణ మాట్లాడారు. పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎల్‌ఈడీ టీవీని ఏర్పాటు చేసి సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్, ఆర్‌ఐ సురేంద్ర, సర్పంచు రమణయ్య, హౌసింగ్ ఏఈ కరీముల్లా, వ్యవసాయాధికారి జహీర్, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, మండల కోఆర్డినేటర్ తాహెర్, సీసీలు హబీబా, పార్వతి పాల్గొన్నారు.

ఉదయగిరిరూరల్, జనవరి 2: మండలంలోని అప్పసముద్రం పంచాయతీలో సర్పంచు బక్కా రామక్క ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలో మండల ప్రత్యేకాధికారి కె.నారాయణ పాల్గొన్నారు. వైద్యఆరోగ్య, పశు శాఖల ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, తహసీల్దారు వెంకటసునీల్, ఏఈలు మాల్యాద్రి, వెంకటేశ్వర్లురావు, కరీముల్లా, అంకులయ్య, కృష్ణ, దయాల్, ఏఈవో భోగ్యం సుధీర్‌కుమార్, వైద్యాధికారిణి శ్రీకళ, సీడీపీవో ఈశ్వర్‌రాణి, ఆర్‌ఐ శివప్రసాద్, ఏపీఎం కాంతారావు, ఏపీవో కిశోర్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, వీఆర్వో శోభన్‌బాబు పాల్గొన్నారు.

వరికుంటపాడు, జనవరి 2: మండలంలో తొలిరోజు జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆశించిన మేర జనం లేకపోవడంతో అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో గోపీనాథ్ ఆధ్వర్యంలో తోటలచెరువుపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తక్కువస్థాయిలో జనం ఉండటంతో ఆయన వెలుగు సీసీ ప్రమీలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చెక్కుల పంపిణీ, రుణాల కోసమైతే పరుగులు తీస్తారు కానీ, ప్రభుత్వ కార్యక్రమానికి మాత్రం రారా అంటూ ఎంపీడీవో మండిపడ్డారు. అనంతరం టీడీపీ మండల కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య మాట్లాడారు. విరువూరులో తహసీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సత్యవాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ చండ్ర మధుసూదన్‌రావు, సర్పంచులు కొమ్మలపాటి ప్రవీణ, బత్తల కాంతమ్మ, ఏఎంసీ డైరెక్టర్ ముజ్జ లక్ష్మీనారాయణ, ఎంఈవో షావుద్దీన్, వైద్యాధికారిణి రహమతున్నీసాబేగం, అధికారులు పాల్గొన్నారు.

సీతారామపురం, జనవరి 2: మండలంలోని నెమళ్లదిన్నె గ్రామంలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామిరెడ్డి, తహసీల్దారు కోటేశ్వరరావు, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎస్‌ఐ రాకేష్, ఏపీఎం వైనా రూత్, పీఆర్, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు శ్రీనివాసరాజు, వెంకటసుబ్బయ్య, సుదర్శన్‌బాబు, పీరా, వేముల వెంకటసుబ్బయ్య, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ నాయకులు జాషువా, ఇజ్రాయిల్, ప్రభాకర్‌రెడ్డి, రాగి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



వరికుంటపాడు: మాట్లాడుతున్న యర్రా చినబ్రహ్మయ్య



సీతారామపురం: రేషన్‌కార్డులు అందిస్తున్న అధికారులు

ఎమ్మార్పీఎస్ దీక్ష ప్రారంభం

వింజమూరు, జనవరి 2: ఎస్సీ వర్గీకరణ కోరుతూ స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబేద్కర్‌మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వాలు తమ వైఖరేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ దీక్షకు మద్దతుగా అన్ని మండలాల్లో నిరాహారదీక్షలు చేపట్టామన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణయ్య, రమణయ్య, పేతూరు, మురళి, చినపెంచలయ్య పాల్గొన్నారు.



నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సిమెంట్ బెంచీల వితరణ



బెంచీలు ఏర్పాటు చేయిస్తున్న ఎంపీటీసీ ప్రభాకరరాజు

సీతారామపురం, జనవరి 2: గుండుపల్లి వాసి, పబ్బులేటిపల్లి ఎంపీటీసీ కప్పా ప్రభాకరరాజు ప్రజల సౌకర్యార్థం ఎంపీడీవో, తహసీల్దారు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ ఆవరణం, బస్టాండ్ సెంటర్లలో ఐదు సిమెంట్ బెంచీలను మంగళవారం ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో చిన్నాగంపల్లి సర్పంచు మాలకొండయ్య, సొసైటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, సింగాల నాగేష్, హుస్సేన్ పాల్గొన్నారు.

ఆక్రమిత స్థలం పరిశీలన

వరికుంటపాడు, జనవరి 2: మండలంలోని తోటలచెరువుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఆక్రమిత స్థలాన్ని మంగళవారం ఎంపీడీవో గోపీనాథ్ పరిశీలించారు. గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు స్థలాన్ని పరిశీలించిన ఆయన ఆక్రమణదారుడు నూలా చిన్నయ్యను పిలిపించినప్పటికీ ఆయన రాకపోకవడంతో నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయురాలు నజీమున్నీసాబేగంతో చర్చించిన అనంతరం తహసీల్దారు, సర్వేయరుతో కలిసి మరోమారు విచారణ చేపట్టి పాఠశాల స్థలం ఆక్రమణ కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ హరి, వీఆర్వో మురళి, పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణయ్య, మాజీ సర్పంచ్ నూలా శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షులు జాని, కొమ్మలపాటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో గోపీనాథ్

సంక్షేమ ఫలాలు అందించడంలో విఫలం

సీతారామపురం, జనవరి 2: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉదయగిరి ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సీహెచ్‌వీ సుబ్బారావు, వీసీ అల్లూరురాజు, వెంకటరెడ్డి, రమణయ్య, తిరుపతయ్య, ఉప్పుటూరి హరి మంగళవారం ఆరోపించారు.

గూడూరు టౌన్

గూడూరు(రూరల్), జనవరి 2: అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్ర పంచాయతీ రాజ్ డిప్లమో ఇంజనీర్ల సంఘం డైరీలను ఆవిష్కరించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఆశోక్‌బాబుతో పాటు సంఘ నాయకులు పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ



సంక్షిప్తం

తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తా

నెల్లూరు (కలెక్టరేట్), జనవరి 2 : అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకు సేవలందించనున్నానని కోట మండలం చిట్టేడుకు చెందిన ఎన్ శ్రీహరి చెప్పారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పాస్కల్, అర్కిమెడిస్ సూత్రాల ఆధారంగా, పాలవెల్లి పేరుతో విద్యుత్ ఉత్పత్తి చేయగలనని, ప్రయోగాత్మకంగా నిరూపిస్తానన్నారు. ప్రభుత్వం కాని, జిల్లా యంత్రాంగం కాని తన నూతన ప్రయోగానికి సహకరించాలని కోరారు. తాను తయారు చేసే విద్యుత్ ఖర్చు తక్కువ అని, కాలుష్యం ఉండదని చెప్పారు. ఇప్పటికే జిల్లా అధికారులకు ఈ విషయం తెలియజేశానని, వారు తనకు సహకారం అందించాలని కోరారు.

ఆసరాగా చంద్రన్న బీమా

గూడూరు(రూరల్), జనవరి 2: పేద ప్రజలకు ఆసరాగా చంద్రన్న బీమా పథకం నిలుస్తుందని జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఐదు వేల రూపాయల చంద్రన్న బీమా నగదును బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని శెట్టిగారి బీడు ప్రాంతానికి చెందిన షరీఫ్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు నగదు అందజేశామన్నారు.

వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దండు

గూడూరు (రూరల్), జనవరి 2: స్థానిక 20వ వార్డు కౌన్సిలర్, వైసీపీకి చెందిన దండు మహేష్ రెడ్డిని రాష్ట్ర వైసీపీ యువజన విభాగం కార్యదర్శిగా నియమించినట్లు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేరిగ మురళీధర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ఎమ్మె ల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపీ రాజమోహన్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మేరిగ మురళీధర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



దండు మహేష్‌రెడ్డి

గ్రిగ్ వాలీబాల్ విజేతలకు అభినందన

చిల్లకూరు: మండల పరిధిలోని పారిచెర్లవారిపాళెం ఉన్నత పాఠశాల విద్యార్థులు తిక్కవరం ఉన్నత పాఠశాలలో జరిగిన 96వ గ్రిగ్ వాలీబాల్ పోటీలలో విజేతలుగా నిలవడంతో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్‌ఎం సురేంద్రమోహన్‌రావు వారిని అభినందించారు. కార్యక్రమంలో జమీలా, వీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించే వేదిక 'జన్మభూమి'

గూడూరు, జనవరి 2: అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే వేదిక జన్మభూమి- మా ఊరు కార్యక్రమమని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 1, 2, 3, 4 వార్డులలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా పేదలకు అందించడంతో పాటు అర్హులకు పథకాలు వర్తింపజేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా జన్మభూమి కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. పేదలకు దేశంలో ఏ సీఎం అందించని విధంగా చంద్రబాబునాయుడు మన రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. చంద్రన్న పెళ్లి కానుక పేరుతో 18 ఏళ్లు దాటిన మహిళలకు, ఎస్సీలైతే రూ.45 వేలు, మైనార్టీలు, ఎస్టీలకు రూ.50 వేలు, బీసీలకు రూ.35 వేలు వంతున వచ్చే నెల నుంచి అందించనున్నారన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో వంద శాతం వితంతు, దివ్యాంగులకు పింఛన్లను సంక్రాంతి కానుకగా అందజేయనున్నామన్నారు. పంబలేరు బ్రిడ్జి నిర్మాణానికి సీఎంతో మాట్లాడి 18 కోట్లు మంజూరు చేయించామన్నారు. టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. పట్టణంలో మున్సిపాలిటీ అభివృద్ధికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా రూ.5 కోట్లు మంజూరయ్యాయని, పనులు పూర్తయిన అనంతరం మరో రూ.5 కోట్లు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేస్తామన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను అందజేసి, ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు శీమంతాల కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, కౌన్సిలర్లు విజయమ్మ, నూర్జహాన్, చోళవరం గిరిబాబు, బిల్లు చెంచురామయ్య, వాటంబేడు శివకుమార్, ఆర్ఐ విజయకుమార్, గోను శివకుమార్, ఏఈ మునీంద్ర, సీడీపీవో ఉమామహేశ్వరి, ఎస్ఐ నరేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరురూరల్‌లో.. మండల పరిధిలోని మిట్టాత్మకూరు, నెర్నూరు, మంగళపూరు గ్రామాల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేసి చంద్రన్న సంక్రాంతి కానుక ప్యాకెట్లను పంపిణీ చేశారు.

▶ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

కార్యక్రమంలో ఎంసీ చైర్మన్ బొల్లినేని కోటేశ్వరరావు, జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి, మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లురాజు, శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు శైలకుమారి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో... మండల పరిధిలోని తూర్పుకనుపూరు, చింతవరం, వేళ్లపాళెం గ్రామాల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమిలో రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు రమణయ్య, ఎంపీడీవో విజయేంద్రకుమార్, ఏవో రమణ, ఎంఈవో మధుసూధన్‌రావు, ఎంపీపీ వీ రమాదేవి, సర్పంచు బుర్లా విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జానకిరామిరెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య, పట్టాభిరామిరెడ్డి, ప్రభాకర్, సరుపూరు సురేష్ నాయుడు, శంకరయ్య, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ప్రజలు

ఏపీఐఐసీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

గూడూరు, జనవరి 2: స్థానిక ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఏపీఐఐసీ అధికారులతో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుధవారం కోట మండలం కొత్తపట్నం పంచాయతీలో జరగనున్న కృష్ణపట్నం లెదర్ పార్కు నిర్మాణంపై అధికారులతో చర్చించామన్నారు. గ్రామస్తుల నుంచి సేకరించిన భూములకు పూర్తి స్థాయిలో పరిహారం అందించడంతో పాటు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, జనరల్ మేనేజర్ సంజీవరావు, మేనేజర్ సుధాకర్ పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

ఆత్మీయ సదస్సును విజయవంతం చేయండి

గూడూరు(రూరల్)జనవరి 2: నెల్లూరులోని టౌన్‌హాలులో ఈ నెల నాలుగో తేదీన నిర్వహించనున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ నాయకుడు గురవయ్య అన్నారు. మంగళవారం స్థానిక సబ్‌స్టేషన్, మండల పరిధిలోని నెల్లటూరు స్టోర్స్‌లోని కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రాంచంద్రయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

గూడూరుకు చేరుకున్న సైకిల్ యాత్ర

గూడూరు, జనవరి 2: హైదరాబాద్ నుంచి కన్యాకుమారి వరకు ప్రణీత్ అనే యువకుడు చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం గూడూరుకు చేరుకోవడంతో స్థానిక స్వర్ణాంధ్ర భారతి కళాశాల వద్ద ఏబీవీపీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ యువతలో స్వామి వివేకానంద ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లేందుకు సైకిల్ యాత్ర చేపట్టానన్నారు. దేశంలోని ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. ఏబీవీపీ నాయకులు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ప్రణీత్ ఈ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ప్రణీత్ మంచి స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.



సైకిల్ యాత్రికుడికి స్వాగతం పలుకుతున్న ఏబీవీపీ నాయకులు

రోడ్డుకు మరమ్మతులు

వాలమేడు(వాకాడు) జనవరి 2: మండల పరిధిలోని బాలిరెడ్డి పాళెం, గంగనపాళెం, జెమీన్‌కొత్తపాళెం గ్రామాలను కలు పుతూ వెళ్లే వాలమేడు రోడ్డుకు ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. గత నెల నవంబరులో 'ఆంధ్రజ్యోతి' లో 'గ్రామీణ రహదారులు ధ్వంసం' అను కథనం ప్రచురిత మైంది. దీనికి స్పం దించిన ఆ శాఖ అధికారులు రూ.20 లక్షలు వెచ్చించి రహదారికి మర మ్మతులు చేయించారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఆంధ్ర జ్యోతికు కృతజ్ఞతలు తెలిపారు.



వాలమేడు వద్ద రోడ్డు పనులు చేస్తున్న కూలీలు

డీఎంహెచ్‌వో తనిఖీ

వాకాడు, జనవరి 2: మండల పరిధిలోని నిడిగుర్తి, చినతోట ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వరసుందరం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలు రికార్డులను పరిశీలించారు. చినతోట ఆసుపత్రిలో డాక్టర్లు లేకపోవడంతో వారికి అప్సెంట్ వేశారు. ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయనతో పాటు గూడూరు డివిజన్ ప్రోగ్రామ్ అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం

కోట,జనవరి 2 : పట్టణ పరిధిలోని పాలెపు వారి వీధిలో నిర్మాణం జరుగుతున్న ఓ ప్రైవేటు సెల్‌టవర్ పనులను తక్షణం ఆపకపోతే అడ్డుకుంటామని స్థానికులు మంగళవారం హెచ్చరించారు. తమ వీధిలో నిబంధనలకు విరుద్ధంగా సెల్ టవర్ నిర్మాణం జరుగుతుందన్నారు.దీని వలన స్థానికంగా ఉన్న తమకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయన్నారు. ఈ సెల్ టవర్ నిర్మాణం ఆపాలంటూ గ్రామస్తుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ఈ సంతకాలను నివేదికల రూపంలో కలెక్టర్‌కు పంపుతామన్నారు.

గర్భిణులకు వరం.. పీఎంవీవై పథకం

వాకాడు, జనవరి 2: దేశంలో శిశుమరణాలను అరికట్టేందుకు గర్భిణులు, పుట్టిన బిడ్డలకు పౌష్టికాహార లోపం తలెత్తకూడదన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంను గత ఏడాది జనవరి 1న ప్రవేశపెట్టింది. అయితే దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ, అమలు చేయడంలో సంబంధిత అధికారులు వైఫల్యం వల్ల లక్ష్యం నీరుగారుతోందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అనంతరం పుట్టిన బిడ్డకు మొదటి టీకా వేసేంత వరకూ వర్తిస్తుంది. పథకం ద్వారా స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులుగా నమోదైన రోజు రూ.1000, ఆరు నెలలు గడిచిన తరువాత రూ.2000, బిడ్డ పుట్టిన మొదటి వారంలో మరో రూ.2000 మొత్తం రూ.5000లను కేంద్ర ప్రభుత్వం నేరుగా గర్భిణీ ఖాతాలోకి జమ చేస్తుంది. ఇది కాక జననీ సురక్షా యోజన పథకం కింద డెలివరీ రోజు రూ.1000 ఇవ్వడం జరుగుతుంది. అయితే ఈ పథకం వర్తించాలంటే గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావాల్సి ఉంది. ఈ క్రమంలో వాకాడు మండల పరిధిలోని బాలిరెడ్డిపాళెం పీహెచ్‌సీ పరిధిలో 186 మంది ఈ పథకానికి అర్హులుగా నమోదై ఉన్నారు. దీంతో ఈ పథకం పేదలకు వరంగా మారింది. అయితే ఇంతటి ప్రయోజకరమైన ఈ పథకాన్ని అమలు చేయడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పకడ్బందీగా అమలులోకి తీసుకువచ్చి పేద ప్రజలకు లబ్ధి చేకూరేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పీఎంవీవై పథకం లోగో

» అవగాహన లేమితో ప్రయోజనం పరిమితం

గర్భిణులకు మంచి అవకాశం



పేద గర్భిణీ మహిళలకు పీఎంవీవై ఎంతో ప్రయో జకరంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం విడతల వారీగా గర్భిణులకు రూ. 6 వేలు ఇస్తుంది. ఈ పథకం వర్తించాలంటే మా రిజిస్టరులో నమోదైన ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకుని ఉండాలి.

- వెంకటేష్, బాలిరెడ్డిపాళెం వైద్యుడు

సంక్షిప్తం

సుబ్రహ్మణ్యేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు

కోట, జనవరి 2 : పట్టణ పరిధిలోని కోట చెరువపై వెలసి వున్న శ్రీబాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషే కాలు జరిగాయి. ఈ సందర్భంగా బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

గంగ కోసం ఉద్యమిస్తాం

కోట,జనవరి 2 : తెలుగు గంగ నీటి కోసం మండలాల వారీగా రైతుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. కోటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంగ నీటిని ఆ శాఖ అధికారులు మంగళవారం హఠాత్తుగా నిలిపివేయడం దారుణమన్నారు. అదేమని రైతులు ఫోన్ల ద్వారా సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే చెన్నైకు గంగను పంపుతున్నందువల్ల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంగ నీటిని ఆపివేశామని చెప్పడం బాధాకరమన్నారు.

ఇంటర్ పరీక్షలకు హై పవర్ కమిటీ

రాపూరు, జనవరి 2: ఇంటర్మీడియెట్ పరీక్షలు సజావుగా సాగేందుకు హై పవర్ కమిటీ వేస్తున్నట్లు జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బీ. వెంకయ్య తెలిపారు. రాపూరు సీవీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాక్టికల్స్, పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. ఇక్కడి కళాశాల నూతన భవనాలకు రూ.1.90 లక్షలు మంజూరుచేసినట్లు ఆయన తెలిపారు.

ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

వాకాడు, జనవరి 2: ప్రజా సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమం చేపట్టిందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జెమీన్‌కొత్తపాళెం, వాలమేడు పంచాయతీలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో ఆయన పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, బాలికా సంరక్షణ బాండ్లను పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు, ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం, తహసీల్దారు లావణ్య, ఎంపీడీవో ప్రమీలారాణి, అధికారులు పాల్గొన్నారు.


సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

ఆపిన ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించండి

వెంకటగిరి, జనవరి 2: ఆదాయం రావడం లేదన్న కారణంతో వెంకటగిరి డిపో నుంచి ఇతర ప్రాంతాలకు నడుపుతూ నిలిపేసిన ఆర్టీసీ సర్వీసులన్నింటిని పునరుద్ధరించాల్సిందిగా డిపో మేనేజర్ పెంచలయ్యకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచించారు. వెంకటగిరి-చెన్నై సర్వీసును రెగ్యులర్ సర్వీసుగా నడపాలన్నారు. అదేవిధంగా రాజా వీధిలో బస్సులు రానివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని దీంతో తూర్పు వీధిలోనే బస్సులు నడపడంతో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయని ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన అయన ఈ విషయంపై డీఎస్పీతో చర్చించి సమస్య పరిష్క- రించేలా చర్యలు చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద, పట్టణ పార్టీ అధ్యక్షుడు మంకు ఆనంద్, ఆర్టీసీ ఎస్‌టీఐ శివాజీ, నేషనల్‌మజ్దూర్ యూనియన్ నాయకులు, తదితరులు ఉన్నారు.

జన్మభూమి ద్వారానే సమస్యలు పరిష్కారం

కేశవరం(కోట), జనవరి 2 : గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం జన్మభూమి - మన ఊరు ద్వారానే సాధ్యమౌతుందని జన్మభూమి ప్రత్యేక అధికారి రమణ అన్నారు. మండల పరిధిలోని కేశవరం, ఊనుగుంట పాళెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మన ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రమణ, తహసీల్దార్ కోసూరు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో బ్రహ్మయ్య మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమాలపై ప్రజలు పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమానికి విరివిగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం కేశవరం గ్రామ సభలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు వినియోగదారులకు తహసీల్దార్ రాజ్యలక్ష్మి చంద్రన్న,సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు ఇంజనీర్లు,ఆర్‌ఐలు,వెలుగు,ఐసీడిఎస్ అధికారులు పాల్గొన్నారు.


సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి

న్యాయం చేయాలంటూ ఆందోళన

కోట,జనవరి 2 : తమపై దౌర్జన్యాలకు దిగుతూ అరాచకాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటూ మంగళవారం కోట పోలీస్ స్టేషన్ ఎదుట అల్లంపాడు గ్రామస్తులు ఆందోళన , నిరసనకు దిగారు. క్రిస్మస్, నూతన సంవత్సరంను పురస్కరించుకుని తమ దళిత వాడ వాసులు ఏసు ప్రభువు బొమ్మతో కూడిన ఫ్లెక్సీలను గ్రామంలో తగిలించడం జరిగిందన్నారు. అయితే ఒక వర్గానికి చెందిన వారు తాము వేసుకున్న ఫ్లెక్సీలను తగలబెట్టడం జరిగిందన్నారు. అదేమని ప్రశ్నించినందుకు విచక్షణ రహితంగా తమపై దాడులకు దిగుతున్నారని దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని దళిత వాడ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కోర్టు విధులలో ఉండగా స్థానిక సిబ్బందికి వినతి పత్రాలు ఇచ్చినట్లు అల్లంపాడు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై వాకాడు సీఐ ఉప్పాల సత్యనారాయణను వివరణ కోరగా అల్లంపాడు గ్రామంలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.


పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించిన అల్లంపాడు గ్రామస్థులు



ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యుల సమ్మె

కావలి, జనవరి 2 : ఎన్‌ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ ఐఎంఏ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యులు సమ్మె చేశారు. అత్యవసర కేసులు మినహా విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారి శ్రీనివాసులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మజ, నళినీ పద్మజ, ఉష, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

కూరగాయల ధరలు

కూరగాయ	కిలో ధర(రూ.లలో)
టమోటా	9.00
వంకాయలు	23.00
బెండకాయలు	20.00
బీరకాయలు	38.00
సొరకాయలు (ఒకటి)	13.00
బీన్స్	28.00
కాకరకాయలు	25.00
దోసకాయలు	20.00
మునగకాయలు	---
దొండకాయలు	16.00
పచ్చిమిర్చి	20.00
ఉర్లగడ్డలు	17.00
చామగడ్డలు	35.00
క్యారెట్	50.00
బీట్రూట్	27.00
ముల్లంగి	17.00
క్యాబేజీ	32.00
గోరుచిక్కుడు	22.00
అల్లం	40.00
చిక్కుడు	40.00

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

ఆర్డీవో	- 9849904054
తహసీల్దార్	-9849904063
ఆర్టీవో	-9848528360
డీఎస్పీ	-9440796333
ఒకటో పట్టణ సీఐ	-9440796312
రెండో పట్టణ సీఐ	-9440796336
రూరల్ సీఐ	-9440796334
ఎక్సైజ్‌సీఐ	-9440902521
మున్సిపల్ కమిషనర్	-9849907342
మున్సిపల్ డీఈ	-9849908033
అగ్నిమాపక అధికారి	-08626243101
పట్టణప్రణాళిక అధికారి	-9849908662
ఎంపీడీవో	-9849911737
ఎంఈవో	-9440634143
వాణిజ్య పన్నుల శాఖ	-8008111354
విద్యుత్ శాఖ డీఈ	-9440811989.
ఏడీఈ	-9440812008
వెంగళరావునగర్ సబ్‌స్టేషన్	-9490615328
పుల్లారెడ్డినగర్ సబ్‌స్టేషన్	-9490615329
మద్దూరుపాడు సబ్‌స్టేషన్	-9490615330
ముసునూరు సబ్‌స్టేషన్	-8331011824

సినిమా గైడ్

కావలి

లత ఏ/సీ :	మిడిల్ క్లాస్ అబ్బాయి
స్రవంతి:	2 కంట్రీస్
ఎస్పీ వెంకటేశ్వర:	హలో

ముస్లిం బాలికకు ఆర్థిక సాయం

కావలి(క్రైం), జనవరి 2: కావలి తుఫాన్‌నగర్‌కు చెందిన ముస్లిం యువతి షేక్ సాధిత పెళ్లికోసం బెస్ట్ వాకర్స్ అసోసియేషన్. బ్రైట్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయగిరి రోడ్డులోని స్టేడియం ఆవరణలో ఆర్థికసాయం అందించారు. బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు శేషయ్య, ఉపాధ్యక్షుడు సర్దార్ కిర్మాణీ బాలిక తల్లి, అక్కలకు 12వేల నగదు అందించారు. బ్రైట్ వాకర్స్ అసోసియేషన్ వారు .2,500 నగదు అందించారు.

జన్మభూమి అర్జీలకు సత్వర పరిష్కారం

▸▸ సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య ▸▸ కార్యక్రమాన్ని బహిష్కరించిన ఒకటో వార్డు కౌన్సిలర్ రజని

కావలి, జనవరి 2: జన్మభూమి కార్యక్రమం లో వచ్చిన అర్జీలకు సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పీ అలేఖ్య పేర్కొన్నారు. కావలి 1వ వార్డులో కౌన్సిలర్ పులి రజని, 2వ వార్డులో ఆ కౌన్సిలర్ అయిన మున్సిపల్ వైస్ చైర్మన్ అయిన జి భరత్‌కుమార్, 3వ వార్డులో కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, 4వ వార్డులలో కౌన్సిలర్ పి. అనూరాధ ఆధ్వర్యంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ అలేఖ్య మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయాలని సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పథకాలు అందని వారు జన్మభూమిలో అర్జీలు పెట్టుకుంటే వెంటనే మంజూరు చేస్తారన్నారు. పట్టణంలో 1300 పింఛనులు, ఆన్‌లైన్ చేశారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికొక పింఛను ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యమని దీనిపై సమగ్రంగా సర్వే చేయించి మార్చిలో పింఛనులు అందజేస్తామన్నారు. 4వ వార్డులో కౌన్సిలర్ పి. అనూరాధ గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు ఇప్పటి వరకు మోక్షం లేదని వేదికపై ప్రస్తావించారు. స్పందించిన కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛనులు, రేషన్‌కార్డులు అందజేస్తామన్నారు. రెండో వార్డు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జి భరత్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు టీడీపీ నాయకులు సహకరించారన్నారు. మున్సిపాలిటీని అమృత్ పథకంలో చేర్చేందుకు అప్పటి కేంద్ర మంత్రి ఎం వెంకయ్యనాయుడు కృషి చేసి నిధులు సాధించారాన్నరు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానులు పంపిణీ చేశారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్

▸▸ మధ్యలో వెళ్లిపోయిన కౌన్సిలర్

1వ వార్డు మద్దూరుపాడులో ప్రజా అవసరాలకు ఉపయోగపడే స్థలంలో భవన నిర్మాణానికి మున్సిపాలిటీ ఒక వ్యక్తికి ఎలా అనుమతి ఇస్తారని టీడీపీ కార్యకర్తలు ప్రశ్నించారు. ఆ వార్డు కౌన్సిలర్ పులి రజని, ఈ స్థలంలోకి తాము రాకూడదని హైకోర్టు నోటీసులు పంపిదని బయలకు వెళ్లిపోయారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కౌన్సిలర్ లేకుండా తామెందుకని వెళ్లిపోవడంతో అధికారులే కార్యక్రమాన్ని కొనసాగించారు. పోలీసులు సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, డీఈ విజయలక్ష్మి, ఆర్‌వో శేఖర్, టీపీవో రాజశేఖర్, ఏరియా వైద్యశాల అబివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తికొండ కిషోర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి వెంకటనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు అమరా వేదగిరి, జ్యోతి బాబురావు, ద్రోణాదుల వెంకటరావు, టీడీపీ నేతలు ఆత్మకూరి బ్రహ్మయ్య, సన్నిబోయిన కమల్, ఏగూరి చంద్రశేఖర్, దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తాం : బీఎమ్మార్

కావలిరూరల్, జనవరి 2: ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. కావలి రూరల్ మండలంలోని తాళ్ళపాలెం, మన్నంగిదిన్నె గ్రామాల్లో సర్పంచులు కోసూరి లక్ష్మీప్రత్యూష, మోర్ల అమరావతి అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాసరావు, ఏపీడీ వెంకటరావు, ఆర్డీవో భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు వివరిస్తుండగా సాగునీరు అందించాలని రైతులు అధికారుల ప్రసంగాన్ని అడ్డుకున్నారు. బీద మాట్లాడుతూ చిన్నక్రాక రిజర్వాయర్ నుంచి నీళ్ళు రావాల్సి ఉందని పంచాయతీలో చెరువు ఆయకట్టు కింద ఉన్న 6 వేల ఎకరాలకు సోమశిల నీటిని అందిస్తామన్నారు. సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఒక్క ఎకరా కూడ ఎండకుండా సాగునీరు అందిస్తామన్నారు.



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న బీఎమ్మార్

▸▸ పంట నష్టపోనివ్వం

జిల్లాలో పంట నష్టం కలుగకుండా ప్రతి ఎకరాకు నీరు అందించాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందని జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి అన్నారు. ఎక్కడ పంటనష్టం కలుగకుండా కలెక్టర్ ముత్యాలరాజు ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులతో సమావేశమవుతున్నారు. ఆర్డీవో పర్యవేక్షణలో దశల వారీగా చెరువులకు సాగునీరు అందిస్తామన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు, గ్యాస్ కనక్షన్‌లు, రేషన్‌కార్డులు, వడ్డీలేని రుణాల పత్రాలను అందజేశారు. ఎంపీడీవో ఎల్ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవరాలసుబ్రహ్మణ్యం, పాలడుగు రంగారావు, పర్రి మహేశ్వరి, నాయుడు రామప్రసాద్, ఉప్పాల వెంకయ్య, వాయిలశీనుబాబు, నాగన్నగారి శ్రీనివాసులు, కోసూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆటపాట, మొక్కల పంపిణీ

కావలిటౌన్, జనవరి 2: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 40 వార్డులలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, మొక్కల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. 33వ వార్డులో కౌన్సిలర్ అమరా విజయలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షులు అమరా వేదగిరి, ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు,నాయకులు రవ్వా సుబ్బారావు, దావులూరి దేవకుమార్, సూరి, కమల్, శీను, కమర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. 12వ వార్డు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. మహిళలు కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ అలేఖ్య పర్యవేక్షించారు.

పర్యావరణ పరిరక్షణకే సైకిల్ ర్యాలీ

కమాండెంట్ స్పెషల్ పోలీసు నరసింహారావు

కావలిటౌన్, జనవరి 2: పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్త సైకిల్ ర్యాలీ చేపట్టామని ఏపీ స్పెషల్ పోలీస్ కమాండెంట్ డాక్టర్ కే నరసింహారావు పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి ప్రారంభం అయిన సైకిల్ ర్యాలీ మంగళవారం కావలి చేరుకుంది. ఈ సందర్భంగా కమాండెంట్ నరసింహారావు మాట్లాడుతూ ఏపీ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో పర్యావరణంపై ప్రజలకు చైతన్యం కల్పించేందుకు ఎస్‌పీఎఫ్ డైరెక్టర్ ఆఫ్‌జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ పేరుతో మూడు సంవత్సరాల కిందట ప్రారంభించిన సైకిల్ వినియోగం ఉత్తమ ఫలితాలు ఇస్తోందన్నారు. సైకిల్ వినియోగంతో శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించి పర్యావరణ పరిరక్షనలో భాగస్వామ్యం కావాలన్నారు.



స్పెషల్ బెటాలియన్ పోలీసుల సైకిల్ ర్యాలీ

సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడండి : ఎమ్మెల్యే

కావలిటౌన్, జనవరి 2 : సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడాలని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి కాలువకు ఐఏబీ తీర్మానం ప్రకారం 10 టీఎంసీల నీరు కేటాయించాలని ఇప్పటి వరకు 400 క్యూసెక్‌ల నీరు మాత్రమే విడుదల చేశారని సాగునీరు చుక్కకూడ చెరువులకు రావడం లేదన్నారు. వరిపంటలు ఎండిపోయి రైతాంగం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించి పైరు ఎండకుండా చేస్తామన్న పాలకులు, అధికారుల ప్రగల్భాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు ఇంట్లో కూర్చుని చెప్పిన మాటలు నమ్మి రైతులు నార్లు పోసుకుని ఎండబెట్టుకుంటున్నారన్నారు. ఎకరాకు రూ. 20 వేలు చొప్పున అప్పులు చేసి పెట్టుబడులు పెట్టుకున్న రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతుల గోడు టీడీపీ నాయకులకు కనిపించలేదా అన్నారు.. ఇప్పటికైన అధికారులు స్పందించి సాగునీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమం తప్పదని రైతు ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి రూరల్ అధ్యక్షుడు జంపాని రాఘవులు, రైతు నాయకులు శివకుమార్, శివరామిరెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, గంధం ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్ పోటీ విజేతలకు అభినందనలు



కొండాపురం, జనవరి 2: ఇటీవల వింజమూరులో జరిగిన గ్రిగ్ పోటీలలో విజయం సాధించిన మండల విద్యార్థులను కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ సంధ్యారాణి, నేకునాంపేట జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులను హెడ్‌మిస్ట్రెస్ మాధవీలత అభినందించారు.

సంక్షిప్తం

గ్రిగ్ విజేతలకు ప్రశంస



కొండాపురం, జనవరి 2: ఇటీవల నియోజకవర్గస్థాయిలో వింజమూరులో జరిగిన 96వ గ్రిగ్ పోటీలలో మండలంలోని పలువురు విద్యార్థులు పతకాలు సాధించారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ సంధ్యారాణి, నేకునాంపేట జడ్పీ ఉన్నతపాఠశాల హెచ్ఎం మాధవీలత విజేతలను అభినందించారు. పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్, సీనియర్, జూనియర్ కబడ్డీ విభాగాలలో కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచారు. నేకునాంపేట పాఠశాల వారు సీనియర్ విభాగంలో బాలికల వాలీబాల్ పోటీలో ప్రథమ స్థానంలోనూ, సాఫ్ట్‌బాల్ సీనియర్ బాలుర విభాగంలో రన్నర్స్‌గా నిలిచారు.

బ్రాహ్మణక్రాక, జమ్మలపాలెంలో జన్మభూమి - మా ఊరు

జలదంకి, జనవరి2: జన్మభూమి - మా ఊరు కార్యక్రమం మండలంలోని బ్రాహ్మణక్రాక, జమ్మలపాలెం పంచాయతీల్లో మంగళవారం ప్రారంభం అయింది. బ్రాహ్మణక్రాకలో సర్పంచ్ ఏలూరి రమణయ్య అధ్యక్షత వహించారు. తహసీల్దార్ రామ్‌ప్రసాద్, అన్ని శాఖల అధికారులు, టీడీపీ మండల కన్వీనర్ పూనూరు భాస్కర్‌రెడి, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ జయచంద్రారెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, దశరథరామానాయుడు పాల్గొన్నారు.

అలాగే, జమ్మలపాలెంలో సర్పంచ్ నక్కా మాధవరావు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారి సుధీర్‌బాబు, ఎంపీడీవో రవీంద్ర, అధికారులు పాల్గొన్నారు.

తిరువీధిపాడులో...

దగదర్తి, జనవరి2: దగదర్తి మండలం తిరువీధిపాడు, యలమంచిపాడు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. తిరువీధిపాడులో ఎంపీడీవో బృందం, యలమంచిపాడు గ్రామంలో తహసీల్దార్ బృందం ఈ కార్యక్రమం నిర్వహించాయి. సీఎం సందేశాన్ని సభలో వినిపించారు. కొత్తగా మంజూరు అయిన రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. సర్పంచులు సమాధుల రూపాదేవి, రమణమ్మ, ఎంపీడీవో పరంధామయ్య, తహసీల్దార్ జయప్రకాష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

వెంకటాచలం, జనవరి 2 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని కలెక్టర్ ముత్యాలరాజు పేర్కొన్నారు. సర్వేపల్లిలో మంగళవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. వాటిని లబ్దిదారులకు అధికారు అందిస్తారన్నారు.

పేదల సంతృప్తే సీఎం ధ్యేయం : ఎమ్మెల్సీ రవిచంద్ర

అల్లూరు, జనవరి 2 : పేదల సంక్షేమం, సంతృప్తే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన సాగుతోందని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు. 'జన్మభూమి-మాఊరు'లో భాగంగా అల్లూరు మండలం బీరంగుంటలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. నిరుపేదలైన అర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా పథకాల రూపొందిస్తున్నారన్నారు. రూ.1.5 లక్షలు పేదవాడికి ఇచ్చి పక్కా ఇళ్ల నిర్మిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటేనే పేదలు మరింత అభివృద్ధి పొందవచ్చన్నారు. చంద్రన్న పెళ్లికానుక, గర్భిణులకు వైద్యం, తల్లీబిడ్డల సంరక్షణ, చంద్రన్న బీమా తదితర పథకాలు పేదలకు ఎంతో సహకారాన్ని అందిస్తాయన్నారు. కొత్తగా అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ప్రారంభించారు. రైతు రథం ట్రాక్టరు, రోటావేటర్లు రైతుకు పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

అధికారులపై ఆగ్రహం

రెవెన్యూ , గృహాలకు సంబంధించిన సమస్యలను స్థానికులు రవిచంద్ర దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నేళ్లు మీ చుట్టూ పేదలను తిప్పుకుంటారని ఆయన అధికారులను నిలదీశారు. అధికారులు ప్రజలకు బాధ్యతగా పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీద గిరిధర్, గంగపట్నం మంజుల, బిట్రగుంట ఉమాప్రసాద్‌రెడ్డి, బండి అమర్‌రెడ్డి, మేడ విజయకుమార్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, ప్రత్యేకాధికారి కుళ్లాయప్పరెడ్డి, ఎంపీడీవో కనకదుర్గాభవాని ఇన్‌చార్జి తహసీల్దారు అబ్దుల్ హమీద్ స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 6 లక్షల ఎకరాల్లో వరిసాగు : సోమిరెడ్డి

పొదలకూరు, జనవరి 2: జిల్లాలో 6 లక్షల ఎకరాల్లో వరి సాగులో ఉందని, అధికారులు సాగునీటి మేనేజ్‌మెంట్‌పై దృష్టిసారించాలని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దుగ్గుంట పంచాయతీలో మంగళవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఐఏబీ తీర్మానం మేరకు జి ల్లాలో సోమశిల జలాశయం కింద 5 లక్షల ఎకరాలకు, కండలేరు రిజర్వాయర్ కింద లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తా రన్నారు. రైతులు సమన్వయంతో నీరు వృధా చేయకుండా పొలాలకు పారించు కొని పంటలు కాపాడుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రైతాంగానికి 19 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజా ప్రయోజనానికే జగన్ సంక్షేమ పథకాలు

బిట్రగుంట, జనవరి2: ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి కోసం జగన్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నారని, టీడీపీ పథకాలు ప్రచార ఆర్భాటాలకే తప్ప ప్రజాప్రయోజనం శూన్యమని ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ, రైతులకు సాగునీరు అందించడంతో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీలోని కోళ్ళదిన్నెలో మంగళవారం రాత్రి రచ్చబండ పల్లెనిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక ప్రజా సమస్యలుతెలుసుకున్న అనంతరం హరిజనవాడలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మద్దెబోయిన వీరరఘు,పర్రి సులోచనమ్మ, బాపట్ల కామేశ్వరి, మేకల శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, కరీం, వెంకటపతి, సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముంగమూరు, ఏనుగులబావిలో జన్మభూమి

బిట్రగుంట, జనవరి 2 : బోగోలు మండలంలోని ముంగుమూరు, ఏనుగులబావి పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారిణి సుమలత రెండు పంచాయతీలలో కార్యక్రమాలను పర్యవేక్షించారు. సాగునీటి అవసరాల విషయమై రైతులు అధికారులను అడిగారు. జడగోగులలో విద్యుత్ సమస్య, పక్కా గృహ అవసరాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయారు. ముంగమూరులో జరిగిన కార్యక్రమానికి తహసీల్దార్ హరిబాబు, ఏనుగులబావిలో జరిగిన కార్యక్రమానికి ఎంపీడీవో వీవీ శేషయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వసంతకుమార్ ఎంఈవో జయంతిబాబు, పీఆర్ఏఈ శ్యాంసుందర్‌రెడ్డి, కావలి డివిజన్ మత్స్యశాఖ అధికారి ప్రసాద్, తెలుగు తమ్ముళ్ళ మాలేపాటి నాగేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ సభ్యురాలు కట్టేపల్లి భవానీ,ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, కృష్ణయ్య పెనుగొండయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న సుమలత, భవానీ

సైకిల్ వినియోగంపై ప్రజలకు అవగాహన

దగదర్తి, జనవరి 2 : సైకిల్ వినియోగాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలంటూ ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏపీ పోలీస్ రక్షణదళం శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం దగదర్తి మండలానికి చేరుకుంది. సుమారు 150 మంది స్పెషల్ బెటాలియన్ పోలీసులు సైకిల్‌యాత్రలో పాల్గొన్నారు. దగదర్తి తహసీల్దార్ జయప్రకాష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మారుబోయిన వేణుగోపాల్, ఈ సైకిల్‌యాత్రకు స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఏపీ ప్రత్యేక పోలీసు రక్షణ దళంవిజయవాడ జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ, ఆరోగ్య పరిరక్షణ అనే విషయాలపై ఈ యాత్ర చేపట్టారన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సైకిల్‌ను వాడాలని తద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఎస్‌పీఎఫ్‌డీజీ మాదిరెడ్డి ప్రతాప్ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్‌పీఎఫ్ సిబ్బంది అంతా విధుల్లో సైకిళ్ళు వినియోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీలు, ఆశీర్వాదం, నాయక్‌తోపాటుఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వేణుగోపాల్, మందాశీనయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమాండెంట్ నరసింహారావు

జాతరమ్మ జాతర!!



అల్లూరులో అమ్మవారి గ్రామోత్సవానికి సిద్ధం చేసిన పూలరథం



పోలేరమ్మ తిరునాళ్లకు పోటెత్తిన భక్తజనం



సినీ సంగీత దర్శకుడు కోటితో అభిమానుల సెల్ఫీ